## ప్రాజెక్టులపై తెలంగాణ పిటిషన్..

కృష్ణా నదీ ప్రాజెక్టుల అంశంపై తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఈరోజు విచారించింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## ముగిసిన పోసాని సీఐడీ విచారణ

ప్రముఖ నటుడు పోసాని కృష్ణమురళి సీఐడీ విచారణ పూర్తయింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ఆయనను విచారించారు. విచారణ అనంతరం జైలుకు తరలించగా, సీఐడీ మరోసారి విచారణ కోసం కోర్టును ఆశ్రయించనుంది. పోసాని బెయిల్ పిటిషన్ విచారణ బుధవారానికి వాయిదా పడింది.

సూర్యాపేట | బుధవారం | 19-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 29 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### నేడు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న

## మల్లు భట్టి విక్రమార్క..

- ఉదయం గం.11.14 నిమిషాలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న భట్టి
- రూ. 3.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం
- మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,మార్చి18,(నిజం చెపుతాం) తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రేపు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఉదయం 11.14 గంటలకు శాసనసభలో భట్టి విక్రమార్క, శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.బుధవారం ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశం జరగనుంది. బడ్జెట్ ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించనుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్. సుమారు రూ.3.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశముంది.

### ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ

# శాసనసభ ఆమోదం

**59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజన...**

- ఆయా గ్రూపులకు వేర్వేరు రిజర్వేషన్లు కల్పించేలా బిల్లు
- దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోంది
- ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చింది
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి18,(నిజం చెపుతాం) తెలంగాణ శాసనసభ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించింది. 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. గ్రూపు–1లోని అత్యంత వెనుకబడిన 15 కులాలకు 1 శాతం రిజర్వేషన్, మాదిగలు ఉన్న గ్రూప్–2లోని కులాలకు 9 శాతం రిజర్వేషన్, మాలలు ఉన్న గ్రూప్–3లోని కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలను అప్పగించి గౌరవించిందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేసిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగిందని తెలిపారు.దశాబ్దాల పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, ఇన్నాళ్లకు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సమస్య పరిష్కారం కావడం ఆనందంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించామని ఆయన గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని తెలిపారు. కమిషన్ నివేదికను మార్చకుండా ఆమోదించామని వెల్లడించారు.

### మహా కుంభమేళాపై మోదీ

# మాటలకు నేను మద్దతిస్తాను...



**కుంభమేళా తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మోదీ నివాళులర్పించలేదు**

- సభలో ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశమివ్వాలన్న రాహుల్ గాంధీ
- విపక్షాలు తమ గళాన్ని వినిపించేందుకు తగిన అవకాశాలు ఇవ్వడం లేదని విమర్శ
- సభలో ప్రధానమంత్రి లేదా మంత్రులు మాట్లాడుతున్నప్పుడు ఇతరులు మాట్లాడేందుకు అనుమతి ఉండదు
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,మార్చి18,(నిజం చెపుతాం) మహా కుంభమేళా భారత సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రలను ప్రతిబింబించిందంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలకు తాను మద్దతు తెలుపుతున్నానని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అయితే, కుంభమేళా తొక్కిసలాటలో మృతి చెందినవారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని ఆయన విమర్శించారు.కుంభమేళాకు వెళ్లిన యువత దేశ ప్రధానమంత్రి నోట మరో మాట కూడా వినాలని భావించారని, వారికి ఉద్యోగాలు కావాలని ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి తర్వాత లోక్ సభలో ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీ అన్నారు. విపక్షాలు తమ గళాన్ని వినిపించేందుకు తగిన అవకాశాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు.రాహుల్ గాంధీ విమర్శలపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ స్పందించారు. సభలో ప్రధానమంత్రి లేదా మంత్రులు మాట్లాడుతున్నప్పుడు ఇతరులు మాట్లాడేందుకు అనుమతి ఉండదని, ఇదే విషయాన్ని రాహుల్ గాంధీకి చెప్పామని అన్నారు. కానీ మీడియా ముందుకు వచ్చి ఇలాంటి ప్రకటనలు చేయడం విడ్డూరమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీకి నిబంధనలు అర్థం కాలేదని ఆయన విమర్శించారు.

### మంత్రి ఉత్తమ్ సూర్యాపేటకు

## ఎస్ఆర్ఎస్పీ నీళ్లు తీసుకురావాలి

- మంత్రి అలా చేస్తే ఆయన కాళ్లు కడిగి ఆ నీళ్లు తన నెత్తిన పోసుకుంటానని ప్రకటన
- పరిపాలన చేతగాక కాంగ్రెస్ వాళ్లు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ఫైర్
- ఆయన కాళ్లు కడిగి ఆ నీళ్లు నా నెత్తిన చల్లుకుంటా: జగదీశ్ రెడ్డి




హైదరాబాద్,మార్చి18,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సూర్యాపేటలో పంటలు ఎండిపోతున్నాయని, ఎండిపోయిన పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ. 30వేలు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా మాట్లాడుతూ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేటకు ఎస్ఆర్ఎస్పీ దేవాదుల ప్రాజెక్ట్ నీళ్లు తీసుకొస్తే ఆయన కాళ్లు కడిగి ఆ నీళ్లు తన నెత్తిన చల్లుకుంటానని అన్నారు. ప్రభుత్వం, మంత్రులు చేతగాని మాటలు మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి విమర్శించారు. పరిపాలన చేతగాక వ్యక్తిగతంగా దుర్భాషలాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారం చేపట్టాక అన్ని వర్గాల వారు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎందుకంటే కాంగ్రెస్ సర్కార్‌పై రైతులు, నిరుద్యోగులు, మహిళలు ఇలా అందరూ అసహనంతో ఉన్నారన్నారు. కాగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు ఆయనపై సస్పెన్షన్ ఉంటుంది.

### రేషన్ కార్డు లేకుంటే రాజీవ్

## యువ వికాసం పథకం లేనట్టేనా...!

**- కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై మండిపడుతున్న యువత**

హైదరాబాద్, మార్చి 18, నిజం చెపుతాం అసలే ఉద్యోగాలు రాక డిగ్రీ పట్టాలు పొంది ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడుతూ, ఉద్యోగులు రాక నిరుద్యోగులుగా మారి, స్వయం ఉపాధి ద్వారా నైనా కుటుంబానికి అండగా నిలుద్దామనుకొని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారానైనా స్వయం ఉపాధి పొందుతామని ఆశతో దరఖాస్తు చేయడానికి వెళితే రేషన్ కార్డులో పేరు లేనివారి దరఖాస్తును ఆన్లైన్లో తీసుకోవడం లేదు. రేషన్ కార్డులు ఇప్పుడు ఇస్తాం వచ్చే నెలలో అంటూ కాలం గడుపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మాట పక్కన పెడితే విడుదల చేస్తున్నటువంటి రాజీవ్ వికాసం పథకంలో రేషన్ కార్డు ఉన్నవారి దరఖాస్తులే తీసుకోవడంపై రేషన్ కార్డు లేని యువకులు కాంగ్రెస్ పండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని వెంటనే రేషన్ కార్డులు ఆయన విడుదల




చేయాలని లేకపోతే రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డు లేని వారిని అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ‘హైడ్రా’ పేరుతో వసూళ్ల దందా..

- హైడ్రా పేరిట ప్రభుత్వంలోని పెద్దలు వసూళ్ల దందా నడిపిస్తున్నారన్న కేటీఆర్
- మూసీ పేరుతో పేదల ఇళ్లపై పగబట్టారని ఆరోపణ
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి మండిపాటు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,మార్చి18,(నిజం చెపుతాం) హైడ్రా పేరుతో ప్రభుత్వంలోని పెద్దలు వసూళ్ల దందా నడిపిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ పేరుతో పేదల ఇళ్లపై పగబట్టారని ఆరోపించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరును విమర్శిస్తూ పోస్టు పెట్టారు. ఫోర్త్ సిటీ పేరుతో ముఖ్యమంత్రి ఫ్యామిలీ రియల్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి దుయ్యబట్టారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమణకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ పెద్దలతో ఒప్పందం చేసుకుంటారని విమర్శించారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి, ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదన్నారు. అలాగే పంటలు కొనుగోలు చేయరని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను 15 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని పాతాళానికి తీసుకెళ్లారని మండిపడ్డారు. ఇది పాలన కాదు పీడన అని అన్నారు. అలాగే ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# 363 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొన్న పోలీసులు

**- ఏడు గురు నిందితులు అరెస్టు...**
**- రెండు కార్లు, రూ.50,000/- నగదుతో 5 మొబైల్ ఫోన్లు సుమారు మొత్తం రూ.57.10 లక్షల విలువ గలవి స్వాధీనం చేసుకున్న సబ్బవరం పోలీసులు**
**- పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ వి.విష్ణు స్వరూప్...**







నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (విశాఖ జిల్లా):విశాఖ పట్నం మర్రిపాలెం టోల్గేట్ వద్ద సుమారు 12 గంటల సమయంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి, వారితో రహస్యంగా తీసుకెళ్ళిన ఫార్చునర్ కారులో గంజాయి స్వాధీనం చేసుకోగా, అదే సమయంలో పైలట్ కారు బ్రెజ్జా కారు నుండి 7 నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఆయా నిందితులలో 6 గురు ఏ.ఎస్.ఆర్. జిల్లాకు, ఒకరు ఒడిశాకు చెందిన వారు ఉన్నారు. ఈ గంజాయి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు నుండి పూణెకు తీసుకెళ్ళబడుతున్నది డిఎస్పి వేణు తెలిపారు. వారి వద్ద నుంచి కొంత ప్రాపర్టీ స్వాధీనం చేసుకున్నామని సంభందించిన వివరాలు ఆయన తెలిపారు.సబ్బవరం పి.ఎస్ క్రైం నెంబర్. 51/2025 యు/ఎస్ 20(బి)(%ఱఱ%)(సి) ఆర్/డబ్యూ 8(సి) %ం% 25 ఆఫ్ ఎన్ డపఎస్ యాక్ట్, 1985 ప్రకారం కేసు నమోదు చేసామని తెలిపారు. మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో, మర్రిపాలెం టోల్గేట్, ఆనందపురం - అనకాపల్లి ఎన్హెచ్ -16 రహదారి, సబ్బవరం మండలంలో వారిని స్వాధీనం చేసుకున్న వివరాలు ఆయన వివరించారు. ఫార్చునర్ ఏపీ 31 సిజెడ్ 5787 (పట్టా సంఖ్య కాపీ), అసలు రిజిస్ట్రేషన్ సంఖ్య ఎహెచ్ 46 ఏకే 1900, చాసీసు నంబర్ ఎంబి జె వి 6104032500, రిజిస్టర్ చేసిన యజమాని: జయేష్ బి.గాంధీ, మహారాష్ట్ర. విలువ: 26 లక్షలు (గంజాయి లోడ్: 169 ప్యాకెట్లు, బరువు: 363.8 కేజీలు, విలువ: రూ.18.19 లక్షలు), పైలట్ వాహనం: బ్రెజ్జా కారు ఏపీ 40 డీటీ 0406 (ఎరుపు రంగు), విలువ: 12 లక్షలు నగదు: రూ.50,000/-,సంబంధిత వ్యక్తులు నుండి 4 సెల్ ఫోన్లు %ం% 1 కీప్యాడ్ మొబైల్, విలువ: రూ.41,000, మొత్తం విలువ: రూ.57.10 లక్షలు స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు అరెస్టైన నిందితులలో%ూ%-1 (31 సంవత్సరాలు, %ూ%-వాల్మీకీ): వార్తా ప్రతినిధి, ఏజెన్సీ పల్సెస్ వ్యాపారవేత్త, పూజారిపకలూ గ్రామం, గూడెం కొత్త వీధి మండల (పైలట్ బ్రెజ్జా కారు డ్రైవర్), %ూ%-2 (30 సంవత్సరాలు, %ూ%-వాల్మీకీ): వ్యవసాయం, వి.కొత్తూరు గ్రామం, చింతపల్లి మండల (ఫార్చునర్ కారు లోడ్), %ూ%-3 (38 సంవత్సరాలు, పద్మశాలి): కారు డ్రైవర్, రామలయ వీధి, %ఱ.చీశీ%.5-91, చింతపల్లి (వ) %ం% మండల (ఫార్చునర్ కారు డ్రైవర్), %ూ%-4 (32 సంవత్సరాలు, హిందూ ధంగర్): సొంగవ్ గ్రామం, మహారాష్ట్ర, పుణె జిల్లా (పైలట్ వాహనం లో ఉనికి),%ూ%-5 (32 సంవత్సరాలు, %ూ%-వాల్మీకీ): డ్రైవర్, లోతుగెడ్డ గ్రామం, చింతపల్లి మండల, ఏఎస్ఆర్ జిల్లా (రెడ్ బ్రెజ్జా కారును స్వాధీనం), %ూ%-7 (40 సంవత్సరాలు): లోతుగెడ్డ గ్రామం, అన్నవరం మండలం, ఏఎస్ఆర్ జిల్లా (గంజాయి రవాణాదారుడు %ం% పైలట్ (బ్రెజ్జా కారు), %ూ%-8 (25 సంవత్సరాలు): లోతుగెడ్డ గ్రామం, అన్నవరం మండలం, ఏఎస్ఆర్ జిల్లా (గంజాయి రవాణాదారుడు %ం% ఫార్చునర్ కారు), మరొక ముగ్గురు నిందితులు పరారిలో ఉన్నారని వారిని అరెస్టు చేయవలసి ఉందన్నారు. ఈ కేసు వివరాలు మీడియా సమావేశంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ వి.విష్ణు స్వరూప్ మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సమావేశంలో సబ్బవరం ఇన్స్పెక్టర్ పి.రమణ, ఎస్సైలు పి.సింహాచలం, టి.దివ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ లో ఈ నెల 20తో ముగింపు కానున్న అసెంబ్లీ సమావేశాలు

**- శాసనమండలి ఎం ఎల్ సి లకు వీడ్కోలు....**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో(అమరావతి ):అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 20న ముగిసే అవకాశం ఉంది. ఎస్సీ వర్గీకరణ అంశంపై అదే రోజున అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. మరోవైపు సభ్యుల క్రీడా, సాంస్కృతిక పోటీలు మంగళవారం ప్రారంభమై 20న ముగియనున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అదేరోజు సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అవార్డుల ప్రదానం ఉండనుంది. ఆ తర్వాత సభ్యులందరికీ విందు ఏర్పాటు చేయనున్నారని విశ్వాసనీయ సమాచారం. ఈ నెల 21 వరకు సమావేశాలు నిర్వహించాలని గత నెలలో నిర్వహించిన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీలో నిర్ణయించారు. ఇప్పుడు దానికి ఒకరోజు ముందే ముగిసే అవకాశం ఉంది. నేడో రేపో దీనిపై స్పష్టత ఇవ్వనున్నారు. సిఎం, డిప్యూటీ సిఎంతో... సభ్యులలో గ్రూప్ సభ్యులు ఫోటోలు తీసుకొనున్నట్టు సమాచారం..శాసనసభ సభ్యులతో మంగళవారం ఉదయం 11.00 గంటలకు ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ గ్రూప్ ఫొటో దిగనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు శాసనసభ్యులకు క్రీడల పోటీలు ప్రారంభమవుతాయని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ప్రకటించారు.ఏడుగురు ఎమ్మెల్సీలకు నేడు వీడ్కోలుశాసనమండలిలో ఈ నెల 29 తో పదవీకాలం ముగియనున్న యనమల రామకృష్ణుడు, కేఎస్ లక్ష్మణరావు, పర్చూరి అశోక్ బాబు, దువ్వారపు రామారావు, బి. తిరుమలనాయుడు, ఇళ్ల వెంకటేశ్వరరావు, పాకలపాటి రఘువర్మలకు మంగళవారం వీడ్కోలు పలకనున్నారని తెలియ వచ్చిన సమాచారం.




# ఈపీఎఫ్ ఆఫీసును ముట్టరించిన పెన్షనర్లు....




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో( రామరాజు) మార్చి 18:-కనీస పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈపీఎఫ్ కార్యాలయాన్ని ముట్టడించిన పెన్షనర్లు. దేశవ్యాప్తంగా ఉన్న 75 లక్షల మంది ఈపీఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్నూ రూ 9000 లు డిఏ తో కలిపి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడ ఈపీఎఫ్ఓ కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ముట్టడించడం జరిగింది. ఈరోజు ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపీఎఫ్ పెన్షనర్స్ ఆర్గనైజేషన్స్ పిలుపుమేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కే రమణమూర్తి గారి అధ్యక్షతన కాకినాడ ఈపీఎఫ్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి ఈపీఎఫ్ పెన్షనర్లు పెద్ద ఎత్తున పిఎఫ్ కార్యాలయాన్ని ముట్టడించి కనీస పెన్షన్ మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని , హైయ్యర్ పెన్షన్ అందరికీ అమలు చేయాలని రైల్వేలో సీనియర్ సిటిజనులకు రాయితీలు పునరుద్ధరించాలని డిమాండ్ చేయడం జరిగింది. మొదటగా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వం గడిచిన 13 సంవత్సరాలుగా ఈపీఎఫ్ పెన్షనర్ల పట్ల చాలా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుంది అన్నారు 36 లక్షల మంది పెన్షనర్లు కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు పొంద లేనటువంటి పరిస్థితులు దేశంలో ఉన్నాయన్నారు. అదేవిధంగా ఈపీఎఫ్ వద్ద ఎనిమిది లక్షల 88వేల కోట్ల రూపాయలు కార్పస్ ఫండ్ ఉందని, దానిమీద ప్రతి సంవత్సరం కూడా 52,000 కోట్ల రూపాయలు వడ్డీ రూపంలో వస్తుందని అన్నారు. కేవలం 14 వేల కోట్ల రూపాయలు మాత్రమే పెన్షన్లు రూపంలో చెల్లిస్తున్నారన్నారు. మిగిలిన 34 వేల కోట్ల రూపాయలు తిరిగి కార్పస్ పండు కి జమ కాబడుతుందన్నారు. కేంద్రం ఒకపక్క కార్పొరేట్లకు రాయితీలను ప్రకటించి బ్యాంకు రుణాలను వేల కోట్ల రూపాయలు రద్దు చేస్తున్నది. మరొక పక్క ఈపీఎఫ్ పెన్షనర్లు కనీస పెన్షన్ మంజూరు చేయమంటే నిధులు ఏమి పేరుతో కుంటి సాకులు చెబుతుందని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కర్రీ బాబురావు మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షనర్లు దేశంలో అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పెన్షన్ మంజూరు7 చేయాలని కోరారు. జిల్లా నాయకులు యుఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ హయ్యర్ పెన్షన్ అందరికీ ఎటువంటి తగ్గింపు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు రాందాస్ గారు మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షనర్లకు ఉచితంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రైలు ప్రయాణాల్లో సీనియర్ సిటిజనులకు రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట నుండి 40 మంది కాకినాడ నుండి 40 మంది మొత్తం 80 మంది పెన్షనర్లు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనని తెలియజేశారు. అనంతరం అసిస్టెంట్ పిఎఫ్ కమిషనర్ ఎం. రామారావు గారికి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏలూరు త్రిమూర్తులు గారు సిహెచ్ వెంకటరమణ గారు రాందాస్ గారు సత్యనారాయణ గారు జార్జ్ బర్నబస్ , మోహన మురళి , గొర్రెరామకృష్ణ, మోకా రామకృష్ణ మరియు కోరమండల్ యూనియన్ నుంచి పదిమంది పాల్గొన్నారు మొదలైన వారు పాల్గొన్నారు

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ రీ సైక్లింగ్ దినోత్సవం....




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 18:- స్థానిక ప్రతాప్ నగర్ వద్ద ఉన్న రూబెన్ దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ రీ సైక్లింగ్ దినోత్సవం సంధర్భంగా నర్సింగ్ విద్యార్థుల కు రీ సైక్లింగ్ పైన అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" గ్లోబల్ వార్మింగ్, గ్రహం మీద మన చెడు అలవాట్ల వలన గలిగిన చెత్తను అరికట్టకపోతే భూమి వచ్చే దశాబ్దాన్ని చూడటానికి జీవించకపోవచ్చని వార్షిక నివేదికలు అంచనా వేస్తున్నాయని,. వాతావరణ మార్పుల వల్ల కాలుష్య ముప్పు పొంచి ఉండటంతో సహజ వనరులు ముప్పు కూడా పొంచి ఉన్నాయని అన్నారు. గత దశాబ్ద కాలంగా అత్యంత తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని ఇది ప్రకృతి వినాశనాన్ని మాత్రమే కాకుండా ఆర్థికంగా కూడా తీవ్రమవుతుందని తెలిపారు.మన గ్రహం మరియు ప్రాణాలను కాపాడటానికి మనం గణనీయమైన మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రతి సంవత్సరం మార్చి 18 గ్లోబల్ రీసైక్లింగ్ డే జరుపుకుంటామని, వార్తాపత్రికలు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, తృణధాన్యాల పెట్టెలు మరియు పాల డబ్బాలు అనేవి రోజువారీ పునర్వినియోగపరచదగిన సాధారణ వస్తువులలో కొన్ని, మనం సాధారణంగా పారవేసే వస్తువులను రీసైక్లింగ్ చేయడానికి కృషి చేస్తే, మనం భూమిపై మరియు మన జీవితాలను మరింత లోతైన రీతిలో ప్రభావితం చేయవచ్చని అన్నారు.గాజును నిరంతరం రీసైకిల్ చేయవచ్చునిగాజును దాని సమగ్రతను కోల్పోకుండా లేదాదాని నాణ్యతనుమార్చకుండా నిరంతరం రీసైకిల్ చేయవచ్చని అన్నారు.ప్రతి టన్ను రీసైకిల్ చేసిన వార్తాపత్రికలతో 17 చెట్లు కాపాడబడతాయని ఇది గ్రీన్హౌస్ మరియు నీటి కాలుష్య కారకాలను తగ్గిస్తుందని, శక్తిని ఆదా చేస్తుందని మరియు బొగ్గు, చమురు మరియు సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా ప్రేరేపించబడిన వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందని, ఇది అత్యధిక మొత్తంలో శక్తి ఉత్పత్తికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డా శ్రీవల్లి, డా ఏరూషా, లీలా,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకినాడ ఏసిటి ఛానల్ పాత్రికేయునికి పిత్రు వియోగం



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ):ప్రజా సమస్యలపై ప్రతి నిత్యం పోరాడుతూ, ప్రతిక్షణం, ప్రజలతో మమేకం అవుతూ, సంబంధిత సమస్యలు, సంభందించిన అధికారులకు చేరవేసి, ఆయా సమస్యలు పరిస్కారం దిశగా ప్రయత్నం చేసి, అధికారులతో మమేకం అవుతూ సమస్యలు పరిస్కారం దిశగా సమాజాన్ని మేల్కొలిపే వ్యక్తిగా పేరొంది, ప్రజా శ్రేయస్సు కోరుకున్న ఏసిటి ఛానల్ పాత్రికేయునికి పిత్రు వియోగం కలగడం అందరి మనసులను కలచి వేసింది. సమాజ శ్రేయస్సు కోరి, ఆయన సహాయం పొందిన వారి మనసులలో ఆయన అత్మకు శాంతి చేకూరాలని ఆయనతో పనిచేసిన పాత్రికేయులతో పాటు, పలువురు భగవంతుని ప్రార్థిస్తున్నారు..

# పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం




మచిలీపట్నం,మార్చి 18,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండదండలు అందిస్తుందని,వారిని ఆదుకోవటానికి ప్రాదాన్యత ఇస్తుందని పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మోహమ్మద్ ఇలియాస్ పాషా పేర్కొన్నారు.మంగళవారం స్థానిక 41వ డివిజన్ లో నిరుపేద గురివిందల పైడితల్లి కి వైద్య చికిత్స నిమిత్తం రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన 43 వెలరుపాయలను ఇలియాస్ పాషా అందచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికంతో ఎన్నో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం వైద్య చికిత్స కోసం కూడా ఆర్థిక ఇబ్బందులూ పడుతున్నారని చెప్పారు.ఇకపోతే పైడితల్లి కి వైద్య చికిత్స కోసం మంత్రి కొల్లురవీంద్ర సహకారంతో ప్రభుత్వం నిధులు విడుదల అయ్యాయని అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల బాగు కోసం ఎప్పుడూ సన్నద్ధంగా వుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి , జేనసేన నాయకులు అచ్చెయ్య నాయుడు,వి.శ్రీనివాసరావు, పి.నాగ అయ్యప్ప,జ్యోతి ప్రకాష్,వెంకట రమణ, ఏసు బాబు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడు దోమా శివా రెడ్డి గృహ ప్రవేశ మహొత్సవంలో బాపట్ల జిల్లా మాజీ సైనికులు



బాపట్ల ( నిజం చెపుతాం)బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం దిండు పాలెం పంచాయతీలోని శ్రీరామ్ నగర్ వాస్తవ్యులు మాజీ సైనికులు దోమా శివా రెడ్డి నూతన గృహ ప్రవేశ మహొత్సవంలో పాల్గొని శుభా కాంక్షలు తెలియ జేసి, మాజీ సైనికుల ఐక్యతను చాటుతున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు రుక్మదర రావు, మునిపల్లె శ్రీనివాసరావు, కరి సుబ్బారావు, కొకి ధర్మా రెడ్డి, వూరి బండి సాంబశివ రావు, సుబ్బా రెడ్డి, శివ కేశవ రెడ్డి, సింఘా రెడ్డి, షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమంగా నిర్మించిన షాపులను తొలిగించే వరకు పోరాడుతాం




**- కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ**

ఆదోనిమార్చి18( నిజం రిపోర్టర్ శంకర్) మున్సిపాలిటీ పరిధిలో 35వ వార్డు అమరావతి నగర్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా మున్సిపాలిటీ స్థలములో కొంతమంది అక్రమంగా షెడ్లు వేసి బాడుగలకు ఇచ్చుకుని అక్రమ సంపాదనకు తెరలేపారని అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆవేదన వ్యక్తంచేశారు.మంగళవారం లలితమ్మ మున్సిపల్ కమీషనర్ కృష్ణ ను కలిసి రోడ్డు పైన అక్రమంగా షెడ్లువేసి పేదలను ముక్కుపిండి బాడుగలు వసూలు చేసుకుంటున్నారని, అలా కాకుండా షెడ్లను మున్సిపాలిటీ వారు స్వాధీనం చేసుకుని నామ మాత్రపు బాడుగ కట్టించుకోవాలని లలితమ్మ మున్సిపల్ కమీషనర్ ను కోరారు.కమీషనరు వెంటనే స్పందించి తప్పకుండా షెడ్లను తొలగించడమా లేక స్వాధీనం చేసుకోవడమా అనేది బుధవారం పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇందుకు మున్సిపల్ కమిషనర్ గారికి లలితమ్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ కి ఎంపీ సానా సతీష్ బాబు పరామర్శ...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ , నిజం బ్యూరో( రామరాజు) మార్చి 18 : ఇటీవల అనారోగ్యనికి గురై చికిత్స అనంతరం కోలుకున్న భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మెన్ శ్రీ జగదీప్ ధనకర్ ని మర్యాద పూర్వకంగా వారి చాంబర్ లో కలుసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు

# బిక్కవోలు పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న వాహనాలు గురువారం నాడు బహిరంగ వేలం



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 18 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలులో ది.20-03-2025వ తేదీన (గురువారం) ఉదయం 10.00 గంటలకు బిక్కవోలు పోలీసు స్టేషన్ పరిధిలో వున్న 19 మోటార్ సైకల్లు,2 ఆటోలు.ఒక కారు ,స్టేషన్ ఆవరణ నందు బిక్కవోలు తాసిల్దార్ సమక్షంలో వేలంపాట నిర్వహించబడును బిక్కవోలు ఎస్సై వీ రవిచంద్ర కుమార్ పత్రికా ముఖంగా తెలియజేశారు ఈ వాహనాలను పాడుకునేందుకు ఆసక్తి గలవారు గురువారం ఉదయం 10 గంటల లోపు బిక్కవోలు పోలీస్ స్టేషన్ లో సంప్రదించవలసినదిగా తెలియజేశారు

# హేలాపురి విజయ్ కన్ను మూత...



ఏలూరు జిల్లా ఏలూరు నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 18:ప్రముఖ దిన పత్రిక హేలా పురి న్యూస్ అధినేత..దివంగత బి. ఎం. అనంద్ కుమారుడు విజయ్ గుండె పోటు తో కన్ను మూసారు.ఆయనకు ఇద్దరు సంతానం.. అమ్మాయి, అబ్బాయి..మంగళవారం తెల్లవారు ఝామున స్ట్రోక్ రావడం తో విజయ్ చనిపోయారని తల్లి విజయ కుమారి తెలిపారు. విజయ్ మృతి పట్ల పలువురు జర్నలిస్ట్ లు, నగర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీను బాబు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి నవీనరాజ్, రాష్ట్ర కార్యదర్శి %ఖూ%శంకర్రావు,ఎపిడబ్ల్యూ జె ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులుఎస్ డి జబీర్, కార్యదర్శిహరీష్, జిల్లా ఉపాధ్యక్షులు కే సోమశేఖర్, పెద్దలు బాలసోరి, ఏలూరు నియోజవర్గ అధ్యక్షులు జయరాం, చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు కే చిన్నారావు, దెందులూరు నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు, ఎస్ రుషి రావు, టి వెంకట్రావు, తదితర కమిటీసభ్యులు తీవ్ర విచారంవేలి బుచ్చారు. వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు.

# మృతుని కుటుంబానికి అండగా కందిమల్ల గోపాల్ రెడ్డి



**- రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

రామన్నపేట మార్చి 18 (నిజం చెపుతాం)మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్య మృతి చెందగా ఆయన మృతికి చింతిస్తూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి మృతదేహనికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుని కుటుంబానికి 10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నవీన్ కుమార్, ఆలకుంట్ల రాజు, ఆవుల పర్వతాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సుర్వి బాలరాజు, ఓర్సు తిరుమలయ్య, సుర్వి అశోక్, ముత్యాల శివ, నోముల వంశీ, చిప్పలపల్లి పరశురాములు, చిప్పలపల్లి కిష్టయ్య, చిప్పలపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్ వాహనాలకు ఇంధనం నింపి నడిపించాలి...

**- డ్రైవర్లకు 3 నెలల బకాయి జీతాలు, 14 నెలల పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలి- సిఐటియు ఆధ్వర్యంలో నిరసన**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) మార్చి 18బీ –కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో ప్రతినిత్యం తడిచెత్త పొడిచెత్త సేకరించే క్లాప్ వాహనాలకు మార్చి 1 నుండి గ్యాస్, పెట్రోల్ వేయించకపోవడం వల్ల నిలిచిపోయాయయని తక్షణమే వాహనాలకు ఇంధనం సమకూర్చి నడిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జగన్నాధపురం వాహనాల యార్డ్ వద్ద డ్రైవర్స్ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో క్లాప్ వాహనాలు చెత్త సేకరణలో కీలకపాత్ర పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయం వల్ల క్లాప్ వ్యవస్థ కొనసాగుతుందా, డ్రైవర్స్ ఉపాధి భద్రత విషయంలో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాకినాడ నగర పాలక సంస్థ 30 లక్షల రూపాయలు పంపించినా కాంట్రాక్టు సంస్థ కు జమ కాలేదని చెబుతున్నారన్నారు. మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి క్లాప్ వాహనాలు నడిపించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైవర్లకు 3 నెలల బకాయి జీతాలు చెల్లించాలని, 2024 జనవరి నుండి డ్రైవర్స్ జీతాలు నుండి మినహాయించిన పిఎఫ్ ఈఎస్ఐ వారి ఖాతాలకు జమ చేయాలన్నారు. వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ జిఓ ప్రకారం క్లాప్ వాహన డ్రైవర్స్ కి 24,500రూ . కనీస వేతనం అమలు చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ తో పాటు క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు నక్కా గంగాధర్, బి. శివశ్రీను, ఎం. శివ శంకర్, వి. అరుణ్ కుమార్, వై. దుర్గా ప్రసాద్, భద్రరావు,



వీరేంద్ర, దుర్గా ప్రసాద్, వీరబాబు, లక్ష్మణ్ కుమార్, వంశీ, శివ, భైరవస్వామి, గంగాధర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ ట్రియాంఫ్ -25కు సన్నహాల సిద్ధం...

కాకినాడ, మార్చి 18 (నిజం ప్రతినిధి): కాకినాడ తీరంలోని నేవల్ ఎన్ క్లేవ్ లో వచ్చే ఏప్రియల్ 8 నుండి 13వ తేదీ వరకూ భారత్, అమెరికా వాయుసేనా దళాలు ఉమ్మడిగా నిర్వహించనున్న టైగర్ ట్రియంఫ్-25 సైనిక విన్యాసాల కొరకు అవసరమైన సివిల్ సహకారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కోరారు.మంగళవారం మద్యాహ్నం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు అధ్యక్షతన ఆయన ఛాంబరులో ఏప్రియల్ 8 నుండి 13 వరకూ కాకినాడ తీరంలో సైనిక విన్యాసాల నిర్వహణపై సైనిక, సివిల్ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సివిల్-మిలటరీ లైజాన్ అధికారి కమాండర్ వై.కె.కిషోర్ మాట్లాడుతూ భారత్, అమెరికా వాయుసేనల సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రియల్ 1 నుండి 13వ తేదీ వరకూ టైగర్ ట్రియంఫ్-25 పేరిట ఉమ్మడి సైనిక విన్యాసాలను విశాఖపట్నం, కాకినాడ తీరాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రియల్ 8 నుండి 13వ తేదీ వరకూ కాకినాడ తీరంలోని నేవల్ ఎన్ క్లేవ్ లో యాంఫీబియస్ విన్యాసాలు సముద్రంలోను, ఉపరితలంపైన జరుగుతాయని, ఈ కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు వివిధ ప్రభుత్వ శాఖలు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ మేరకు సైనికాధికారులు కోరిన అంశాలపై శాఖల వారిగా చేపట్టవలసిన చర్యలను డిఆర్ఓ వెంకట్రావు ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఏప్రియల్ 7వ తేదీ నాటికి విన్యాసాలు జరిగే కాంపింగ్ సైట్ లో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయించాలని, అలాగే విన్యాసాలు జరిగే వారం రోజులు పారిశుద్య నిర్వహణకు అవసరమైన సిబ్బంది, యంత్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయితీ



అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ నీటితో నింపిన రెండు ఫైర్ టెండర్లను, సిబ్బందిని వారం రోజులు అందుబాటులో ఉంచాలని కోరారు. విన్యాసాలు జరిగే ప్రాంతంలో స్టేట్ హైవే బ్లాకింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు, క్రౌడ్ నియంత్రణ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు. అలాగే సైనిక అధికారులు, సిబ్బంది, సామాగ్రిని విశాఖపట్నం, కాకినాడల మద్య సంచరించే రూట్లలో రోడ్ కాన్వాయ్ ఆపరేషన్స్ కు అవసరమైన సహకారాన్ని సైనిక అధికారులకు అందించాలన్నారు. సైనిక విన్యాసాలు దృష్యా ప్రవేశ అనుమతి ఉండని నో పబ్లిక్ జోన్ ప్రాంతాల గురించి నేవల్ ఎన్ క్లేవ్ పరిసర గ్రామాల ప్రజలందరికీ సమాచారాన్ని పంచాయితీ కార్యదర్శుల ద్వారా తెలియజేయాలని డిపిఓ ను కోరారు. అలాగే సముద్రంలో విన్యాసాలు జరిగే ప్రాంతానికి సమీపంలోకి మత్స్యకారుల బోట్లు ప్రవేశించకుండా మత్స్య శాఖ, మెరైన్ పోలీస్ శాఖలు కట్టుదిట్టం చేయాలన్నారు. ప్రధమ చికిత్స అందించేందుకు



కాకినాడలోని వివిధ ప్రయివేట్ ఆసుపత్రులనుండి అడ్వాన్సు లైఫ్ సపోర్టింగ్ సిస్టమ్స్ కలిగిన ఆంబులెన్స్ లను వారం రోజులు అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ ను కోరారు. 11వ తేదీన ఉన్నత సైనిక అధికారులు విన్యాసాల సందర్శించనున్న 11వ తేదీన ఉదయం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తారని, ఇందుకు అవసరమైన మీడియా సమన్వయం చేపట్టాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిని కోరారు. అంతర్జాతీయ సైనిక దళాల భాగస్వామ్యంతో భారత సైన్యం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టైగర్ ట్రియంఫ్-25 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వంతో సహకరించాలని డిఆర్ఓ వెంకట్రావు కోరారు. ఈ సమావేశంలో సైనిక అధికారి టివివి ప్రసాద్, మైరైన్ పోలీస్ అధికారి రామ్మోహన్ రెడ్డి, రూరల్ సిఐ చైతన్య కృష్ణ, ఎంహెచ్ఓ డా.పృధ్వీ, మత్స్యశాఖ అధికారి అనూరాధ, కెఎస్పిఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, పంచాయితీ, ఇంటిలిజెన్స్, సమాచార శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరావుపై చర్యలు తీసుకోవాలి

**- న్యాయవాది కమతం నాగార్జున**

హుజూర్నగర్:- మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 876లో10 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలతో సేల్ డీడ్ నిర్వహించిన మైహోమ్ సిమెంట్స్ చైర్మన్ జూపల్లి రామేశ్వరావు, ప్రభుత్వ భూమి రిజిస్టర్ కు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాది కమతం నాగార్జున హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు కు మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ప్రభుత్వ భూమిని ఏ విధంగా ఫోర్జరి పత్రాలతో రిజిస్ట్రేషన్ నిర్వహించారు..?ఆ భూమిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాల వివరాలు, గ్రామపంచాయతీ పన్ను ఎగవేతపై ఆధారాలతో లిఖితపూర్వకంగా వినతి పత్రం ఆర్డీవోకు అందజేశారు.అనంతరం న్యాయవాది కమతం నాగార్జున మాట్లాడుతూ మైహోమ్ సిమెంట్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు బంధువు రౌతు భుజంగరావు పేరిట మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 876 లో గల 10ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించారని ఆరోపించారు.ఈ సర్వే నెంబర్లు మొత్తం 446 ఎకరాల ప్రభుత్వ బంచారాయి భూమి ఉండగా, 10 ఎకరాల ప్రభుత్వ భూమి హైదరాబాద్ కు చెందిన రౌతుభుజంగరావు అనే వ్యక్తి మైహోమ్ అధినేత జూపల్లి రామేశ్వరావుకు విక్రయించినట్లుగా రెవిన్యూ, సబ్ రిజిస్టర్ అధికారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ భూమికి సెల్ డిడ్ నిర్వహింసినట్లు పేర్కొన్నారు.అనంతరం సేల్ డిడ్ నిర్వహించిన ప్రభుత్వ భూమిని లావుని పట్టాగా మైహోమ్ సిమెంట్స్ పేరిట రెవిన్యూ రికార్డులు,పహానిల్లో అధికారులు నమోదు చేశారు. ఎటువంటి క్రయవిక్రయాలకు అవకాశం లేని, నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించి అట్టి భూమిని కబ్జా చేసి మైహోమ్ సిమెంట్ పరిశ్రమ ప్రధాన గేటు నిర్మించారని, అట్టి అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని ఫిర్యాదు దారుడు పేర్కొన్నాడు.10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా, అక్రమ నిర్మాణాలు చేపట్టి గ్రామపంచాయతీకి పన్ను కూడా చెల్లించడం లేదని న్యాయవాది నాగార్జున ఆరోపించారు. ప్రస్తుతం ఈ పది ఎకరాలకు దక్షిణ హద్దుగా ఉన్న డొంకదారిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, అట్టి అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రభుత్వ భూమికి సేల్ డీడ్ నిర్వహించిన మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు సహా మరో 6 మందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైహోమ్ సిమెంట్స్ యాజమాన్యం నుండి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆయన ఆర్డిఓను కోరారు.

# ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి బీటీ రోడ్లును ఏర్పాటు చేయాలి

**-రాయికుంట పల్లి,మేడి కుంటపల్లి,బెజ్జంకి బావి గ్రామాలకు బీటీ రోడ్డును ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలి.**

**- సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు**

**- పట్టణ కార్యదర్శి వడ్డెబోయిన మహేందర్**

మోటకొండూరు: మార్చి 18(నిజం చెపుతాం)సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు రాయికుంట పల్లి,మేడి కుంటపల్లి,బెజ్జంకి బావి గ్రామాలకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ...మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామాలకు వెళ్లేందుకు ప్రమాదకరంగా ఉన్న కంకర రోడ్డును బీటి రోడ్డుగాఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని ప్రమాదాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాయికుంట పల్లి, మేడికుంట పల్లి, బెజ్జంకి బావి గ్రామాలకు నిత్యం బావుల దగ్గరికి రైతులు ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో వెళ్తారని కంకర రోడ్డు ఉండడంతో.. బైకులపై స్లిప్పయి కింద పడుతున్నారని కాళ్లు చేతులు విరిగి అనేక మంది ప్రమాద బారిన పడ్డారని మండల కేంద్రానికి చదువుకోవడానికి




విద్యార్థిని విద్యార్థులు, ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయానికి పోలీస్ స్టేషన్ అగ్రికల్చర్, వ్యవసాయ మార్కెట్ తదితర పనుల అవసరాల రిత్యా ఆఫీసులకు నిత్యం వస్తూ..పోతుంటారని కంకర రోడ్డు నుండి నడవలేక పోతున్నారని తక్షణమే బీటి రోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్.అండ్.బి అధికారులను కోరారు. ఎండలు విపరీతంగా మండుతున్నాయి కాబట్టి ఆ గ్రామల్లో నెలకొన్న మంచినీటి సమస్య రోజువారీగా వాడుకునే వాటర్ సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించి ప్రజల కష్టాలు తీర్చాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మోటకొండూరు పట్టణ కార్యదర్శి వడ్డెబోయిన మహేందర్, సహాయ కార్యదర్శి చెరుకు అనిల్,మండల నాయకులు బందెల పోచయ్య,వంగపల్లి సాయిలు,బొట్ల మల్లయ్య, మహమ్మద్ హెూలీ, తాడబోయిన సిద్ధులు, కలమ్మ,బోనగిరి అంజయ్య,ఏదుల బాపిరెడ్డి,బొట్ల తిరుమల్,మొగిలిపోక నరసింహ,జంగవెల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన దైద రవీందర్



నకిరేకల్ మార్చి 18 ( నిజం చెపుతాం )నార్కట్పల్లి మండల కేంద్రంలోని చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,ఐత రాజు యాదవ్ ప్రమాదవశత్తు కాలు విరగడంతో విశ్రాంతి తీసుకుంటున్నగా వారి స్వగృహం దగ్గరికి వెళ్లి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి,వెంకటేష్. నకిరేకంటి జానీ, మునగాల సాయికుమార్, నలగొండ సాయి,మధు,సురేష్, తదితరులు పాల్గొన్నారు

# పంటలు ఎండిపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

ఆలేరు మార్చి 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో కట్కూరి రవి రైతు కు చెందిన పంట ఎండిపోయి గేదలు మేపుకుంటున్న పరిస్థితి ఏర్పడ్డదనీ,రెండు ఎకరాల పైన నీళ్లు లేక ఎండిపోయిన సంధర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొల్లూరు గ్రామ శాఖ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతుల దగ్గర కు వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది.అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టి పంటలు వేసుకుంటే నీళ్లు లేక ఎండిపోయిన పరిస్థితి ఏర్పడుతుందనీ,ఇట్టి విషయమై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఎండిపోయిన పంట చేనులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.వరదలు వాగులు పారుతున్నాయని చెరువులు నింపుతున్నామని,ప్రభుత్వం చెప్పినా ఏ ఒక్క పంటకు ఉపయోగపడలేని పరిస్థితి ఉందనీ అన్నారు.అదేవిధంగా మందనపెల్లి నల్ల పోచమ్మ చెరువు నిప్పుతే మందనపెల్లి రైతులకు,కొల్లూరు రైతులకు, శారాజీపేట రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు.తక్షణమే ఎమ్మెల్యే చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలనీ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,దారా ఓదయ్య,ఐలయ్య ,శీను,చంద్రయ్య,నరసయ్య, బాల్ర్సయ్య,కిష్టయ్య,ఎల్లయ్య,సాయిలు,రాజయ్య



తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మేదైనా ప్రజల అభివృద్దే ఏకైక లక్ష్యం కావాలి

**- మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ**



ఆలేరు మార్చి 18 (నిజం చెపుతాం)ప్రజల పట్ల పాలకులు బాధ్యతతో వ్యవహారించాలని మాజీ ఆర్టీఏ మెంబర్,బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు పంతం కృష్ణ అన్నారు.ప్రతి ఎన్నికల్లో ప్రజలకు ఇస్తున్న వాగ్దానలను అధికారం లోనికి వచ్చిన తరువాత ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అమలు చేయవలసిన బాధ్యత నుండి పాలకులు తప్పుకుంటే నమ్మకం సన్నగిల్లుతుందని తెలిపారు.ప్రజలు అధికారం ఇస్తే దానిని సద్వినియోగం చేసి ఫలితాలను ప్రజలకు అందించాల్సింది పాలకులే అని ఆయన అన్నారు.ప్రభుత్వ మేదైనా అంతిమంగా ప్రజల అభివృద్దే ఏకైక లక్ష్యం కావాలని ఆయన తెలిపారు.ప్రజల సమస్యలను గమనించి,అవసరాలను తెలుసుకొని అడుగులు వేయవలసిన బాధ్యత ప్రభుత్వలపైనే ఉంటుందని ఆయన అన్నారు.

# ఎన్సిసితో ఉజ్వల భవిష్యత్తు...

ఆలేరు మార్చి 18 (నిజం చెపుతాం)విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకోవాలని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల,ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్ లు అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2025-26 సంవత్సరానికి గాను పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎంపికలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ,జాతీయ సమైక్యత,నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ఉపయోగపడుతుందని అన్నారు.ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాట అవుతుందని అన్నారు.ఎన్ సి సి వల్ల క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు.దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు.దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు.ఈ



శిక్షణ రెండు సంవత్సరాలు విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్,వెఫన్ ట్రైనింగ్,మ్యాప్ రీడింగ్,హెల్త్ అండ్ అవేర్నెస్,జాతీయ సమైక్యత,సామాజిక బాధ్యత,ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ మరియు శారీరక తదితర అంశాలలో ఉంటుందన్నారు.అంతే కాకుండా విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కూడా లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా 74 మంది





విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 50 మందిని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు అజిత్ కదమ్,బాబా సాహెబ్ గీతే,ఉపాధ్యాయ బృందం,కాడెట్లుఅఖిల,వైష్ణవి,మనోజ్,భరత్,వినయ్,శ్రీరామ్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి విభాగాల నాయకుల ముందస్తు అరెస్టు





ఆలేరు మార్చి 18 (నిజం చెపుతాం) అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న యూత్ విద్యార్థి విభాగాల నాయకులను అక్రమ అరెస్టు చేసి ఆలేరు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ విభాగం విద్యార్థి విభాగం అధ్యక్షులు ఐలి కృష్ణ గౌడ్ మరియు మామిడాల భానుచందర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో అవలంబిస్తున్న తీరుకు నిరసనగా మంగళవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న క్రమంలో అక్రమ అరెస్టులు చేసి,నిర్బంధించడం కాదు రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనను ప్రజలు చూస్తున్నారనీ,పంటలు ఎండిపోయి అన్నమో రామచంద్ర అంటూ అల్లాడుతున్న రైతాంగాన్ని పట్టించుకోని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులను కూడా పరామర్శించనటువంటి ఎమ్మెల్యేలు మంత్రులు మహా గొప్పలు చెప్పుకుంటూ మైకుల ముందు వాపోతున్నారనీ అన్నారు.మీకు దమ్ము ధైర్యం ఉంటే నియోజకవర్గాల్లో ప్రజల దగ్గర ఎండిపోయిన పంటల రైతులను పరామర్శించాలని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో ఆరె పాండు,సొంటెం ప్రవీణ్,ఆలేటి నాగార్జున,మధు,పయ్యావుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు

**ఆలేరు మార్చి 18 (నిజం చెపుతాం)మార్చి 23 మరియు 24వ తేదీలలో నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి జిల్లా వారి సౌజన్యంతో ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడ పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు నిర్వహించడం జరుగుతుందనీ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య తెలిపారు.ఈ జిల్లా స్థాయి క్రీడలలో నిర్వహించు క్రీడలు వాలీబాల్,కబడ్డి,సెటిల్ బ్యాడ్మింటన్,షార్ట్ పుట్,చెస్,క్యారం క్రీడలు నిర్వహిస్తామని అన్నారు.విజేతలైన క్రీడాకారులకు జట్టు సీల్డ్ తో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేయబడుతాయని అన్నారు.క్రీడలలో పాల్గొను క్రీడాకారులు 22వ తారీకు లోపల ఎంట్రీస్ పంపాలని మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9848387964 ను సంప్రదించాలని కోరారు.**

# మార్చి19న ప్రవేశ పెట్టే రాష్ట్ర బడ్జెట్ లో ఐసీడీఎస్ కు కేటాయింపులు పెంచాలి







**- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు అమలు అసెంబ్లీలో ప్రకటించాలి.**

**- అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతరాజు జయలక్ష్మి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 18(నిజం చెపుతాం)మార్చి 19న రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ఐసీడీఎస్ కి నిధులు పెంచాలని తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతరాజు జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సమస్యలపై అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన 48 గంటల వంట వార్పు మంగళ వారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు కొనసాగింది.ఈ సందర్భంగా సందర్భంగా కలెక్టరేట్ ముందు భోజనాలు వండుకుని నిన్నరాత్రి కూడా ఇక్కడే నిద్రించడం జరిగింది. మంగళవారం రోజు ఉదయం,మధ్యాహ్నం వంటలు వండుకుని ఇక్కడే భోజనాలు చేయడం జరిగింది.కలెక్టరేట్ టెంట్ నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ గేట్ నెట్టుకుని లోపలికి చొచ్చుకొని వెళ్ళడం జరిగింది.పోలీసులకు అంగన్వాడీ ఉద్యోగులకు తోపులాట జరిగింది.కలెక్టరేట్ ఛాంబర్ ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.."వేసవి సెలవులు ఇవ్వాలని,అంగన్వాడీ వ్యవస్థను ఎత్తివేయ వద్దని,మొబైల్ అంగన్వాడీ సెంటర్స్ ని ఎత్తివేయాలని,బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి.జయలక్ష్మి మాట్లాడుతూ...అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో అంగన్వాడీలకు నెలకు 18 వేలు ఇస్తామని, పి.యఫ్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నదని గతంలో ఇచ్చిన హామీలను రేపు బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి, ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో ఐసీడీఎస్ కు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గుజరాత్ హై కోర్ట్ ఇచ్చిన తీర్పు,సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటీ యాక్ట్ ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం (ఎన్.ఈ.పి)ని జూన్ నుండి అమలు చేయడం కోసం కుట్ర చేస్తుందని దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా తెచ్చిన %ూవీ ాఎ=×% పథకాన్ని రద్దు చేయాలని,మొబైల్ సెంటర్ విధానం రద్దు చేసి ఐసీడీఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. మినీ నుండి మెయిన్ అయినా 4 వేల మంది అంగన్వాడీ టీచర్స్ పెండింగ్ లో ఉన్న 10 నెలల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.వేసవి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.బిఎల్ ఓ డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ఛాంబర్ ముందు ధర్నా నిర్వహించడంతో కలెక్టర్ పిలుపు మేరకు నాయకత్వాన్ని ఛాంబర్ లోకి స్థానిక పోలీస్ లు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కి సమస్యలు తెలియజేయగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.ఈ కలెక్టరేట్ ముట్టడితో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బురుగు స్వప్న, చిలువేరు రామకుమారి, సిఐటియు నాయకులు మాయ కృష్ణ,కొల్లూరు ఆంజనేయులు,ఈ కార్యక్రమానికి మద్దతుగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం,యస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజులు హాజరై ప్రచంగించగా కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కళ్యాణి, గంగుల రమ,పద్మ, రుక్మిణి,ప్రమీల, వసంత,సయేదా,ఉమ,జ్యోతి,శ్యామల, సునీత,సుజాత,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిమిర్యాల గ్రామంలో మంచినీటి బోరు వేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిమిర్యాయాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,మార్చి18,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చిమిర్యాల గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడింది.విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి వెంటనే స్పందించి చిమిరియాల గ్రామ మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి పర్యవేక్షణలో మంచినీటి బోరును వేయించారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల మంచినీటి సమస్యను తీర్చినందుకు చిమిర్యాయాల గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సీఎం రేవంత్ రెడ్డికి గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య...



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 18(నిజం చెపుతాం)బీసీ కులగణన పూర్తి చేసి బిల్లును ఆమోదించడంతో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, యావత్ తెలంగాణ బీసీ ప్రజల తరపున గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పకడ్బందీగా కుల గణన పూర్తి చేశారు.బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి...ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ...తెలంగాణ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో మీడియా సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బీసీ సంఘాల నాయకులు,బీసీ ప్రముఖులు,మేధావులు పలువురు కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# యాదాద్రిశుడీని దర్శించుకున్న మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్



యాదగిరిగుట్ట,మార్చి18(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని మంగళవారం మిస్ యూనివర్స్(2024) విక్టోరియా క్జార్ థెయిల్విగ్ దర్శించుకున్నారు.ఆలయ అధికారులు దర్శనానికి ప్రత్యేక వెసూలు పాటు కల్పించగా ప్రధాన ఆలయంలో స్వయంభుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా ఈవో భాస్కరరావు స్వామి వారి ఫోటో, ప్రసాదము అందజేశారు.అనంతరం మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్ థెయిల్విగ్ ఆలయ విశిష్టత,ఆలయ సంప్రదాయము తదితర వివరాలను ఈవో భాస్కర్ రావు అని అడిగి తెలుసుకున్నారు.ఆలయం సందర్శించడం గొప్ప అనుభూతిగా ఉందని తెలిపారు.



# కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి - డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్




తుర్కపల్లి, మార్చ్ 18(నిజం చెపుతాం) :కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి అని మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కె .సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉండాలన్నారు, కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ మాట్లాడుతూ పదవ తరగతి భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, మంచి ఫలితాలను సాధించి జిల్లాను అగ్రస్థానం లో ఉంచాలన్నారు. వివిధ క్రీడ, సైన్స్ ఫెయిర్ జిల్లా, రాష్ట్ర, జాతియ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ అంబటి శోభారాణి వార్షిక నివేదికను సమర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజా రమణి సతీష్,మహేష్,నవీన్,సునీత,కార్తీక్,సత్య సిద్ధార్థనీ, సంగీత, చంద్ర రెడ్డి,నవనీత,మధు,సరిత,సునీల్,శివ రంజని,అరవింద్, రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

### - టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్



నాంపల్లి,మార్చ్18, (నిజం చెపుతాం):ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరూపితమైందన్నారు.రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు,కాస్ట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చెసి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 రోజున మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉపాధి పొదలని కోరారు.

# బీసీల కు రిజర్వేషన్ ప్రకటించిన ప్రభుత్వం

### - టపాసులు కాల్చి సంబరాలు జరిపిన కాంగ్రెస్ శ్రేణులు



చందుర్తి మార్చి 18(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో 42% బీసీలకు రిజర్వేషన్ ప్రకటించడం పట్ల సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 42% బిసి ల రిజర్వేషన్ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు, కామరెడ్డి డిక్లేషన్ సభలో రేవంత్ రెడ్డి చెప్పిన మాట అమలు చేశారని, భారత జోడోయాత్రలో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులాలు వారిగా సర్వే చేపించి రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో చెప్పడం జరిగిందని, మా ప్రాంత ఎమ్మెల్యే అయినటువంటి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను అసెంబ్లీలో మాట్లాడడానికి ఎమ్మెల్యేకు 15 నిమిషాల సమయం కేటాయించడం ఆనంద దాయకం అని అన్నారు, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి అలాగే మంత్రి వర్గానికి, మా ప్రాంత ఎమ్మెల్యే అయినటువంటి ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి మండలం వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం రుద్రంగి మార్కెట్ డైరెక్టర్ లు. ఇందూరు మధు , ఈసరి శ్రీనివాస్, మర్రి కృష్ణ,శంకర్ నాయకులు పులి సత్యం, గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, గోలపు శ్రీనివాస్,బాణాల రవీందర్ రెడ్డి, దాసు, లక్ష్మణ్, రవి, అజయ్ ధర్మపురి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరసన రిలే దీక్షలు



చందుర్తి మార్చి 18(నిజం న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చందుర్తి మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తర్రె శంకరయ్య మాదిగ ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన రిలే దీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఇట్టి కార్యక్రమానికి మాట్లాడుతూ జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే నోటిఫికేషన్ విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి ఎస్సీ షెడ్యూల్ 59 కులాలకు సమానత్వం వాటా తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచంలో అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మా మునుగోడు నియోజకవర్గం

### - మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం,మార్చి18,(నిజం చెపుతాం):ఎండల తీవ్రత వల్ల నారాయణపూర్,చౌటుప్పల్ మండలాలలో భూగర్భ జలాలు పడిపోయి పంటలు ఎండిపోతున్నాయి తెలంగాణ అసెంబ్లీలో మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి.రైతులు ఇబ్బందులు పడుతున్నారు తాగునీటికి కూడా కటకట ఏర్పడింది.గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి నల్లా అని చెప్పి 50,000 యాభై వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చింది.వేలకోట్ల అప్పు చేసి పైలాన్ కట్టిన పట్టణంలోనే మిషన్ భగీరథ నీళ్లు లేవు.మిషన్ భగీరథ కోసం వేలకోట్ల రూపాయల అప్పులు చేసిన ధనం కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్లినాయి కానీ మిషన్ భగీరథ పర్పస్ ప్రాక్టికల్ గా అందలేదు.2011 జనాభా లెక్కల ప్రకారం చౌటుప్పల్ పట్టణానికి తాగునీటి కేటాయింపులు జరిగాయి..అక్కడ ఉన్న పరిశ్రమల వల్ల జనాభా పెరిగింది.జనాభా ప్రాతిపదికన నీటి కేటాయింపులు లేవు.తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.సత్వరమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ మంత్రులకు అసెంబ్లీలో విన్నవించారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



చందుర్తి మార్చి 18(నిజం న్యూస్):చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు ఎగ్జామ్స్ మెటీరియల్ పాడ్స్, స్కేలు, పెన్నులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలపడం జరిగింది. అదేవిధంగా సేవా సమితి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి ఉన్నతమైన పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివేకానంద సేవ సమితి సభ్యులు పత్తిపాక శ్రీనివాస్, కొడకంటి గంగాధర్, లోకొజు సతీష్, దురిశెట్టి రాజు, పంచెరుపుల దివ్య సాగర్,పాటి సుధాకర్, గొల్లపెల్లి సాయికృష్ణ, మూడపల్లి ముఖేష్, మోతుకుపెల్లి మధు, పత్తిపాక మల్లయ్య, గుర్రం నరెందర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి

### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 18,( నిజం న్యూస్).జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,ఏపీఓలతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ( ఎన్ఆర్ఈజీఎస్ ) పనుల్లో వేగం పెంచి కూలీల సంఖ్య వంద శాతం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్చి 31 లోపు, జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు కాలువ పూడికతీత, చెక్ డ్యాం నిర్మాణం, ఇంకుడు గుంతలు, తదితర అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు,విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సాల్ టోప్పో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలు ఏపీ ఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# చెక్ డ్యాం పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



గార్ల,మార్చి18, నిజం న్యూస్:-రాంపురం చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి,మరియు ముల్కనూరు సమీపంలో మున్నేరు ప్రాజెక్టు ల నిర్మాణానికి, నిధుల కొరకు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి చేయాలని, వెంటనే నిర్మాణం చేపట్టాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు తెలిపారు. స్దానిక మంగపతిరావు భవనం లో మంగళవారం వి.పి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అ పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ మార్చి బడ్జెట్ లో నిధుల మంజూరు కు స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సియం దృష్టి కి తీసుక వెళ్ళాలని కోరారు.చెక్ డ్యాం లో నీరు పూర్తిగా ఎండిపోయిందని, పశువుల కు,యాసంగి పంటలకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, గార్ల సమీపంలోని పాకల చెక్ డ్యాంకు శ్రీరాం సాగర్ నీటిని వదలాలని,పట్టణ ప్రజల కు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు అంబటి వీరాస్వామి, ఇమ్మడి గోవింద్,మల్లెల నాగమణి, చింత మౌనిక,భాగం లోకేశ్వరరావు,చింత ఎల్లయ్య,ధారావత్ కై బాబు,అలవాల రామకృష్ణ, ఇస్లావత్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆలింకో పరికరాలపంపిణి. సద్వినియోగపరుచుకొని విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, అలింకో వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంనిర్వహించబడినది.సామాజిక న్యాయం , సాధికారత మంత్రిత్వ శాఖ, దివ్యాంగుల సాధికారత విభాగం యొక్క పరిపాలనా నియంత్రణలో పనిచేస్తుంది. అలిటంకో కంపెనీ దివ్యాంగుల కోసం పునరావాస సహాయాలను తయారు చేయడం ద్వార దేశంలోని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఇతర పునరావాస సహాయాల లభ్యత, ఉపయోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహించడం, ప్రోత్సహించడం అభివృద్ధి చేయడం ద్వారా దివ్యాంగులకు సాధ్యమైనంతవరకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుంది.మహబూబాబాద్ జిల్లాలో, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సహాయక పరికరాల కోసం అలింకో స్క్రీనింగ్ క్యాంపు ను తేది. 24.08.2024 రోజున నిర్వహించడం జరిగింది. మొత్తం 115 సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలు హాజరు కాగా అందులో 94 సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థులు వివిధ రకాల ఉచిత ఉపకరణాలకు ఎంపిక కావటం జరిగింది.ఈ యొక్క ఎంపికైన వివిధ మండలాలకు చెందిన 94 సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు మొత్తం 202 పరికరాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ,రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను దివ్యాంగులు పూర్తిస్థాయిలో వినియోగించుకోనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేసే ఉపకారణాలను పరిశీలిస్తూ దివ్యాంగ పిల్లలతో మరీ తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారిలో ఆత్మస్థైర్యం నింపారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల సేవా దృక్పథంతో %ఽ%అంకితభావంతో పనిచేయాలని ఐఇఆర్పిలను, ప్రత్యేకవిద్యఉపాధ్యాయులను కోరారు. దివ్యాంగులకు విద్యా సేవలందిస్తున్న ఐఆర్పిలను,స్పెషల్ ఎడ్యుకేటర్లనుఅభినందించారు.జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూఈ యొక్క ఉచిత ఉపకరణాలను సరైన రీతిలో ఉపయోగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులందరూ ప్రత్యేక విద్యా సేవలను ఉపయోగించుకుంటూ వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఐఆర్పిల ద్వారా అందించే హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ మరియు ఫిజియోథెరపి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తల్లితండ్రులను కోరారు.జిల్లా సహితవిద్య కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ,



ఈరోజు పంపిణీ చేసే ఉపకరణాలు విలువైనవని, ఉపకరణాలను ఎలా వాడుకోవాలో తల్లిదండ్రులకు వివరించి బాధ్యత ఐఆర్పిలు తీసుకోవాలని కోరారు.అలాగే ప్రభుత్వ పాఠశాలకు దివ్యాంగ విద్యార్థిను పంపించడం ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, గర్ల్స్ స్టయిఫండ్, రీడర్ అలవెన్సులు కూడా అందించబడతాయని తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రాల ద్వారా వారి యొక్క విద్యా సేవలనువినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎడి రాజేశ్వరరావు, డీఎస్ఓ అప్పారావు, అలింకో ఇన్చార్జి సురుష, మోహిత్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈ ఆర్ పి లు, దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు, పాల్గొన్నారు.

# ఈనాడు సీనియర్ జర్నలిస్టు చలిగంటి కొమురయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 18(నిజం చెపుతాం న్యూస్ )లిఖానాపురం మండల ఈనాడు సీనియర్ జర్నలిస్టు చలిగంటి కొమురయ్య గారు ఈరోజు ఉదయం గుండెపోటుతో మృతి చెందగా నర్సంపేట పట్టణంలోని వారి ఇంటి నివాసం వద్ద భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో.... బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు రాధారపు అశోక్,బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, జిల్లా ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రమేష్ నాయక్, మహిళ మోర్చా జిల్లా నాయకులు సూత్రపు సరిత, పట్టణ బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# చదువుకోవడానికి భయపడనవసరం లేదు..

## - ఇష్టంతో కష్టపడి చదవాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) మార్చి18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి భయపడవద్దని, ఇష్టంతో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఏటూరు నాగారం మండలం ఆకుల వారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులకు అందిస్తున్న భోజనశాల, వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. సరుకులను వాటి బ్రాండ్ ను, నాణ్యతను, గడువు తేదీని పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల విటమిన్ల, ప్రోటీన్లతో కూడిన ఈ ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి సుఖ జీవితం పొందాలంటే విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ప్రతిరోజు నాలుగైదు గంటలు చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృథా చేయకుండా విద్యను అభ్యసించాలని, తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి నూతన విద్యా బోధన విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. చదువులో రాణిస్తామో రాణించమనే భయాన్ని తొలగించుకొని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు కన్న కలలను విద్యలో రాణించి నిజం చేయాలని అన్నారు.ప్రతిభ కనబరిస్తే అన్ని రంగాలలో రాణించవచ్చు.పలు అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి.యువతి యువకులు విద్యారంగంలో తమ ప్రతిభను కనబరిస్తే అన్ని రంగాల్లో



రాణించవచ్చుని, వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అగ్నిపత్ 2025- 26 సంవత్సరంలో భారత సైన్యంలో చేయడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగాకలెక్టర్ హాజరై మాట్లాడుతూ యువత తమలోని ప్రతిభ కనపరిస్తే మన దేశం లోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఉద్యోగాలు పొందే అవకాశాలు వస్తాయని, యువత ఏదో ఒక రంగంలో విద్యను అభ్యసించడానికి చొరవ చూపాలని సూచించారు. భారత సైన్యంలో చేరడానికి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కష్టపడితేనే అన్ని ఫలాలను పొందుతారని అన్నారు. భారత సైన్యంలో చేరడానికి అవిహహాత యువతకు ముందుకు రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.అర్హత ఉండి పేదవారైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అర్హత ఉండి పేదవారైన అందరికీ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ అన్నారు. మండలంలోని ముళ్ళకట్ట గ్రామంలో లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం మొదటి విడత ఆరులకు నిధులను కేటాయించిందని, 5 లక్షల లోపు



ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి నమూనా ఇంటిని ప్రతి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్మించామని అన్నారు. మొదటి విడత పనులు చేపట్టిన లబ్ధిదారులకు పునాది పనులు పూర్తయిన అనంతరం లక్ష రూపాయలను తమ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, పిల్లర్లు వేసి స్లాబ్ వేసిన అనంతరం మూడు లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందని అన్ని పనులు పూర్తయిన అనంతరం మరో లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో నిర్వహించిన సర్వే సందర్భంగా పేదలకు ఉన్న ఇండ్ల స్థలాల వివరాలను సేకరించడం జరిగిందని, ఇంటి స్థలం లేని లబ్ధిదారులకు మొదటి విడతలో ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉండి ఇండ్లు మంజూరు కానీ లబ్ధిదారులు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో ను కలిసి వివరించాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఇండ్లు మంజూరు కాని వారికి మొదటి విడతలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్. జగన్ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ మోవీన్ కుమార్, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, కార్యదర్శి, గ్రామ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ బాబు అనుచిత వాక్యాలు సమంజసం కాదు



## - భూక్య జంపన్న.

ఏటూరునాగారం(ములుగు) మార్చి18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:- పత్రికలో వచ్చిన ప్రకారంగా తాను మాట్లాడడం జరిగింది ఎవరిని కించపరిచే విధంగా తాను ఎప్పుడు మాట్లాడలేదు గిరిజన ఆదివాసీ బిడ్డల పై తనకు ఎంతో గౌరవం ఉంటుంది నేను కూడా గిరిజన బిడ్డనే తాను అందరి కోసం ఆలోచిస్తారు అందరికి న్యాయం చేయాలనే తపన తనలో ఎప్పుడికిఉంటుంది,మల్లంపెల్లి ని మండలం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ అన్ని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయించడం కోసం ప్రజల తరుపున పోరాడుతూనే ఉంటాము.కాకులమర్రి లక్ష్మణ్ గారి పై ఇసుక క్వారీ ప్రస్థానం తీస్కారవడం సిగ్గుచేటు 2010 లో అప్పుడు టిడిపి లో పని చేసి ఇప్పుడున మంత్రి ఉన్నారనిమర్చిపోయారఏంది,ములుగు జిల్లా గా చేసింది బి ఆర్ ఎస్ పార్టీ.ములుగు జిల్లాకు మెడికల్ కాలేజీ ఇచ్చింది బి ఆర్ ఎస్ పార్టీ.ములుగు జిల్లా కేంద్రలో హాస్పిటల్ కట్టించింది పార్టీ.మల్లంపెల్లి ని మండలం గా ప్రకటించింది బి ఆర్ ఎస్ పార్టీ.ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలప్రజల పక్షాన ప్రశ్నింతూనే ఉన్నాము, పోరాటాలు బి ఆర్ ఎస్ పార్టీ కి కొత్త కాదు, బెదిరింపులతో ప్రజల గొంతు నొక్కలేరు అన్ని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు.ఈ కార్యక్రమం తమతో పాటు గుండారపు రాజు గంగపుత్ర , నేరేలా శ్రీకాంత్, శ్రీను రెడ్డి , విక్రమ్ యాదవ్ , నాగార్జున , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

## - సీడీపీవో ప్రేమలత.

ఏటూరునాగారం మార్చి 18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సౌజన్యంతో కస్తూరిబాయిమహిళామండలి ఆధ్వర్యంలో ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో యువతకు లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం జరిగింది. మొదటగా అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రేణుక అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ఐడీసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ఈపి ప్రేమలత మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజం లో యువత విలువలతో కూడిన జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రేమ, వ్యామోహం మాటున యువత చెడు దారిలో పయనించకుండా నిగ్రహశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందంగా జీవించాలని, లేకుంటే అపరిచితులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవుపలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిధిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్రిసోర్స్ పర్సన్ గా కె.జ్యోతి హాజరై పవర్ పాయింట్




ప్రెజెంటేషన్ ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, దాని నివారణ కొరకు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం చులకన భావంతో చూడకుండా వారికి ఆత్మీయతను పంచాలని పిలుపునిచ్చారు. మరో రిసోర్స్ పర్సన్ డా. ఆకులపెల్లి మధు ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. వివిధ సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా మహిళా మండలి అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రోగ్రాం డా. సిహెచ్ వెంకటయ్య, ఐటిడిఎ నుండి స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, అడ్వకేట్ బానోత్



మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము నుండి, ప్రొటెక్షన్ ఆఫీసర్, ఎన్.హరికృష్ణ, ఓ ఆర్ డబ్ల్యూ బి. రాజు, ఐసిటీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం పాల్గోన్నారు . అనంతరం వివిధ యువజన సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ సర్కార్



**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడు భాగం హేమంతరావు.**

బయ్యారం :మార్చి. 18.(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏ ఐ కె ఎస్ మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభ బయ్యారం మండల కేంద్రంలో కోదండరాం ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ మూడవ మహాసభకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఈ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు..అదేవిధంగా మోడీ బిజెపి ప్రభుత్వ హయాంలో గత 15 నెలలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందని అన్నారు. మోడీ మెడలు వంచిన చరిత్ర రైతులదే అని తెలిపారు, దేశంలో మొట్టమొదటి రైతు సంఘంగా ఏఐకేఎస్ అనేక రైతాంగ సమరశీల పోరాటాలు నిలిచిందన్నారు. రైతన్నకు అండగా నిలుస్తున్నది రైతు సంఘమే అన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గిస్తున్న బిజెపి ప్రభుత్వం రైతాంగానికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టి దేశంలో రైతుల ఆత్మహత్యలు కారణమవుతుందని అన్నారు, నిజామాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ మహాసభలో సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి. నల్లు సుధాకర్ రెడ్డి. కట్టెబోయిన శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వరరావు. మేక వీరన్న. సారిక శ్రీనివాస్. నాదెళ్ల పద్మ. కళింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



ఏదుల మండలం రిపోర్టర్ 18 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఏదుల మండలం చీర్కపెల్లి గ్రామానికి సంబంధించిన(ఆమ్లెట్ విలేజ్) గాంధీనగర్ కు చెందిన టిఆర్ఎస్ కార్యకర్త కుందేళ్ల సింగోటి గృహప్రవేశా కార్యక్రమానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్పేట్ రేవెల్లి ఏదుల ఉమ్మడి మండలానికి సంబంధించిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వివిధ హోదాలో ఉన్నటువంటి వారందరూ కూడా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దొడ్ల రాములు, విజయమోహన్, జమ్మి శేషయ్య, తదితరులు పాల్గొన్నారు

# మిషన్ మధుమేహ,టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 18 (నిజం చెపుతాం)మంగళవారం పానగల్ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మిషన్ మధుమేహ,టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఉన్నారు.పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులందరూ డయాబెటిస్ పరీక్షలు చేయించుకొని ఒకవేళ డయాబెటిస్, క్షయ నిర్ధారణ అయినట్లయితే వైద్యుల సూచన మేరకు జీవనశైలిలో మార్పులు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ డయాబెటిస్, క్షయ పరీక్షలు చేయించుకోవాలని, ఉచితంగా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర వైద్య అధికారులు రామచంద్ర, సాయినాథ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన రెండో రోజు అంగన్వాడీల మహాధర్నాలో నేతల డిమాండ్**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 18,( నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు ) ఆధ్వర్యంలో మంగళవారం మానుకోట తహసీల్ కార్యాలయం ముందు 48 గంటల మహాధర్నా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బెస్త సంపూర్ణ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ, బుధవారం శాసనసభలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంగా ఐసిడిఎస్ రంగానికి నిధుల కేటాయింపు పెంచాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనం 18 వేల రూపాయలకు పెంచాలని వారి పెండింగ్ టి ఏ లో డిఏలు ఇతరమైన వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు మంత్రులకు అనేక వినతిపత్రాలు ఇచ్చిన కానీ ప్రభుత్వం స్పందించట్లేదు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, ఎన్నికల ముందు ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయాలి, అంగన్వాడి ఉద్యోగులు అందరినీ ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి కనీస వేతనలు అమలు చేయాలని కోరారు. ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ, నూతన జాతీయ విద్యా విధానంను అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేసే విధానాన్ని విరమించుకోవాలి. అన్ని సౌకర్యాలు కల్పించి అంగన్వాడీ కేంద్రాలనే నర్సరీ కేంద్రాలుగా మార్చాలని, అంగన్వాడి ఉద్యోగులు అనేక సంవత్సరాల నుండి కోరుతున్నారు ఆయన ఈ ప్రభుత్వం ఈ అంశాలను పట్టించుకోకుండా పోటీ కేంద్రాల పేరుతో ఐసిడిఎస్ నిర్వీర్యం చేయడం తగదని వారన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ను గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం టీచర్కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష రూపాయలు చెల్లించే విధంగా జీవోను సవరించి వెంటనే విడుదల చేయాలని కోరారు. రిటర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ ఇవ్వాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్యలక్ష్మి, మెనూ చార్జీలు పెంచాలి. మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా మారుస్తూ జీవో జారీ చేసినప్పటికీ పది నెలల నుండి వీరికి వేతనాలు చెల్లించలేదని తక్షణం వారి పెండింగ్ వేతనాలను ఇవ్వాలని కోరారు. అంగన్వాడీల ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కారం చేయనిచో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారి హల్యానాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి దారా స్నేహ బిందు, సిఐటియు నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, తాడబోయిన శ్రీశైలం, దుండి వీరన్న అంగన్వాడీ యూనియన్ నాయకురాలు పగిడి పాల తిరుపతమ్మ, స్వరూప, నీలా, లలిత, ధనలక్ష్మి, మంగ, శైలజ, ఉమా, వీరలక్ష్మి ,జ్యోతి, పద్మ, సమ్మక్క, భద్రకాళి, సంధ్య, సలీమా, మల్లికాంబ, సరిత, రజిని, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణలు కాదు అభివృద్ధిపై వివరణ ఇవ్వండి



ఏటూరునాగారం మార్చి18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాష అధ్యక్షతన పత్రికా మరియు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు. సునీల్ కుమార్, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడినారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా క్షేత్రం నుండి పారిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంపై మొసలికన్నీరు కార్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆమె కూడా మంత్రి అయినారు. కానీ వారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నో అంశాలపై ప్రశ్నించారు. వాటిని పట్టించుకోని పరిష్కరించాలనిఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం అవుతుందని,తేదీ 15.03.2025 నాడు పత్రిక సమావేశం పెట్టి ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అవక తవకలపై మా జిల్లా పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నరసింహ రావు పత్రికా సమావేశంలో నిలదీయడం జరిగింది.దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు దుమ్మడికాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు లక్ష్మణ్ బాబు పై వ్యక్తి గతంగా దూషణలు చేయడం సరికాదని వారు ఖండించినారు.బీఆర్ఎస్ పార్టీ 9/2 సంవత్సరాల అధికార కాలంలో ఎంత అభివృద్ధి జరిగింది. ఎన్నో అంశాలపై ఈ ప్రాంతం ఎంత ఎదిగింది అనే దానిమీద వారు చెప్పారు బీఆర్ఎస్ పార్టీ కాలంలో టూరిజం ఎంతడెవలపుమెంట్ అయింది ఎన్ని రోడ్లు వచ్చినయో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం మరియు మండలాల నుండి మండలాల వరకు డబల్ రోడ్లు ప్రతి గ్రామంలో రోడ్లు నీటి సౌకర్యం 24 గంటల కరెంటు రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనల ప్రజలకు ఒరిగింది ఏమి లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు నైతిక విలువలు మరిచి వ్యక్తిగత దూషణలుచేస్తే మేము కూడా అంతకంటే రెట్టింపు స్థాయిలో దూషణలు చేస్తామని మీరు భరించలేరని మీరు ఎన్ని నటన కార్యక్రమాలు చేసి ఎన్ని నాటకాలు ఆడి మీరు ఏ స్టేజికి నుంచి ఏ స్టేజ్ కి వచ్చారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసుననిఇప్పటికైనా మీరు పద్ధతులు మార్చుకోకుంటే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని వారుహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,తాడూరి రఘు, పిఏసీఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ ,మాదరి రామయ్య, దన్నపునేని కిరణ్, దొడ్డ కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ఈసం రామ్మూర్తి,జాడి భోజరావు,సప్పిడి రామ్ నరసయ్య, ఎండి వాలీ బాబా,కావేరిచిన్నికృష్ణ,దేవులపల్లి సమ్మయ్య,కాళ్ల రామకృష్ణ, గ్యారే ఆనందు,మాధరి రాంబాబు,ఆతుకూరి రాంబాబు,బట్టు రమేష్, చాపెల్లి చంద్రమౌళి, వావిలాల ముత్తయ్య,నాగసాగర్, ఎండి ఖలీల్,కొండగుర్ల తిరుపతి,బాసాని శేఖర్, దేపాక శ్రీరాములు, నారా ప్రశాంత్,ఆకునూరి యశ్వంతు,నునావత్ భరత్,వావిలాల కిషోర్, భాష శరత్,కటుకూరి రాకేష్ రాము,రంజిత్,వంశీ,తాళ్ల పెల్లి మోహన్,పాలకుర్తి విజయ్, బట్టు కొమురయ్య, ఉప్పల బాలకృష్ణ,హరిరాజు,అంతటి సతీష్,సోదారి రమేష్, జూపాక నవీన్,వావిలాల రామ్ నర్సయ్య బూర వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్‌సీసీ లో భారీగా ఎంపికైన డఫోడిల్స్ (సి.బి.ఎస్. ఈ) పాఠశాల విద్యార్థులు

**- విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీ లక్ష్యం**

**- టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై**

**- విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ,ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ను అభినందించిన ఎన్ సి సి అధికారులు**








ర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 18(నిజం చెపుతాం న్యూస్ )విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీలక్ష్యం అని ఎన్.సి.సి టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై అన్నారు.మంగళవారం నర్సంపేట పట్టణంలో డఫోడిల్స్ (సి.బి.ఎస్. ఈ) పాఠశాల కరస్పాండెంట్చింతనరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ సి సి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండెంట్ అధికారి కల్నల్ రామదురై ను పుష్ప గుచ్చంలతో ఘనంగా స్వాగతం పలికి విద్యార్థుల నియామక దేహ దారుఢ్య పరీక్షలు పరిశీలించి ఈ పరీక్షలో 17 బాలురు,8బాలికలు మొత్తం 25 మంది విద్యార్థులను ఎంపిక చేశారు ఈ సందర్భంగా కమాండెంట్ కల్నల్ రామదురై మాట్లాడుతూ.. ఎన్ సి సి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి లో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాటఅవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని ఈ సర్టిఫికెట్తో భవిష్యత్లో ఉన్నత చదువులకోసం కాలేజిలో ప్రవేశాలకు తగు రిజర్వేషన్ ఉంటుందని,ఎన్ సి సి గూర్చి విధి విధానాలు గురించి సలహాలు సూచనలు చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ,ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ను,ఎన్‌సీసీ క్యాడెట్లగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి హెచ్ ఎం సందీప్ బెటగిర్కర్,హవెల్దార్ మాక్బుల్ బాషా,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజిముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు రీటా, హెచ్. ఆర్. డి విజయ లక్ష్మి,శశికల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర


**- జర్నలిస్టుల ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలి**
**- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 18 (నిజం చెపుతాం)మంగళవారం టీయూడబ్ల్యూజే ( ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యం పైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే డయాబెటిస్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. శారీరకంగా ఫిట్ గా ఉండడం అనేది చాలా ముఖ్యమని, ఎన్ని కోట్లు పెట్టిన కొనలేనిది ఆరోగ్యమేనని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వ్యాయామం చేయడానికి తీరికలేని పరిస్థితుల్లో కనీసం ఫోన్లో మాట్లాడేటప్పుడు అయినా వాకింగ్ చేయడం ఉత్తమమని సూచించారు. నిత్యం వాకింగ్ చేయడం, వ్యాయామం చేయడం వల్ల అనేక వ్యాధుల్ని దరిచేరనీయకుండా చేయవచ్చని అన్నారు. ఏదైనా వ్యాధిని ముందుగానే గుర్తించడం ఉత్తమం అని, అందులో భాగంగానే జర్నలిస్టులు ఈ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకొని తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం మేలని చెప్పారు.జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలతో ఉచితంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటన్నిటిని అందరూ సద్వినియోగం చేసుకోవడమే, ప్రజల్లోకి కూడా తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు.జిల్లా పౌర సంబంధాల అధికారి పి సీతారాం మాట్లాడుతూ ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, మంచి జీవన శైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య, వైద్యం అందించబడుతుందని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లోకి కి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మీడియా వారు సమాజంలో ఉన్న సమస్యల్ని పత్రికల్లో రాయడం ద్వారానే ఉన్నతాధికారులకు విషయాలు తెలుస్తాయని, తద్వారా అవి పరిష్కారం అవుతాయని చెప్పారు. కేవలం సమస్యలే కాకుండా ప్రభుత్వం చేసే మంచిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టి యు డబ్ల్యూ జె ప్రారంభమై 70 సంవత్సరాలు పైగా అవుతోందని, ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో జర్నలిస్టుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించడమే కాకుండా, వైద్య పరంగా కూడా సహకారం అందించినట్లు చెప్పారు. జిల్లా వైద్యశాఖ అధికారులు కూడా సహాయం కోరిన వెంటనే ఆ సమయంలో స్పందించి జర్నలిస్టులకు ఇంటికి వచ్చి మరి సహాయం చేశారని తెలిపారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఆపద వచ్చినా ఆర్థికంగానే కాకుండా అండగా కూడా ఉంటుందని చెప్పారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక మంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ వైద్యరంగంపై ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. నిత్యం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జిల్లా వైద్యశాఖను బలోపేతం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భారీగా ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే ₹10,000 ఖర్చు అవుతుందని, కాబట్టి ఇప్పుడు ఇక్కడ ఉచితంగా వచ్చిన ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి జర్నలిజం గొప్ప అవకాశం అని భావించి, వనపర్తి జిల్లాలో దాదాపు 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మంచి ఆరోగ్యంతో జర్నలిస్టులు అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్వనిని శాలువాతో సన్మానించారు.కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, తైలం అరుణ్ రాజ్ , గంధం దినేష్, కుమార్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ పై ఐఎస్ఐ మార్కు తప్పనిసరిగా ఉండాలి



**- డి.గోపాల్ నారాయణ, క్యాట్కో వైస్ ప్రెసిడెంట్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 18 (నిజం చెపుతాం)ప్రపంచ వినియోగదారు దినోత్సవం సందర్భంగా క్యాట్కో వైస్ చైర్మన్ డి. గోపాల్ నారాయణ ఆరోగ్య దృష్ట మీరు త్రాగే నీరు పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి .మేలుకో వినియోగదారుడా మేలుకో. స్టాక్ చేయబడిన త్రాగునీరు సహజమైన మినరల్ వాటర్ మీద ఐఎస్ఐ మార్కు తప్పనిసరిగా ఉండాలి ఐ ఎస్ ఐ మార్క్ అనేది ఆ నీరు త్రాగడానికి స్వచ్ఛమైనది మరియు నాణ్యత రక్షణ భద్రత ప్రమాణాలను అనుసరించి అనే భారతీయ ప్రమాణాల బ్యూరో ఇచ్చే ఒక హామీ సహజమైన మినరల్ నీరు లీటర్ సీసాలో ప్యాకేజ్ ప్యాకెట్స్ లో లభ్యమవుతున్నవి సహజమైన మినరల్ నీరు కొనేటప్పుడు ఐఎస్ఐ మార్క్ తయారుచేసిన తేదీ. ఎమ్మార్పీ మరియు ఎక్స్పైరీ తేదీలను ముద్రించిన కేబుల్ ఉన్నచో తప్పనిసరిగా చూడాలి.

## యాదవులకు దక్కాల్సిన హక్కులు సాధించుకునే వరకు ఉద్యమిద్దాం



**- గనవేని మల్లేష్ యాదవ్**

జగిత్యాల జిల్లా, మార్చి 18(నిజం చెపుతాం)జనాభా ప్రాతి పదికన న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కులను సాధించుకునే వరకు యాదవులందరం కలిసి కట్టుగా ఉద్యమిద్దామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా సహాదారు తొట్ల చిన్నయ్య యాదవ్ , ఇంచార్జి లు తిప్పణవేణి రవి యాదవ్ , అంకం శంకర్ యాదవ్, గుండేల నాగేష్ యాదవ్ అన్నారు.మంగళవారం మెట్ పల్లి మండలం మూడు బొమ్మల మేడి పల్లి గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశం నిర్వహించి సభ్యత్వాల ద్వార సంఘ బలోపేతం, యాదవుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన తదితర విషయాలు చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు..అనంతరం గ్రామ సంఘ సభ్యులు మొత్తం సభ్యత్వం తీసుకోగ జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి సభ్యత్వ రసీదులని అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్.ఈ కార్యక్రమంలో..సంఘ పెద్ద మనుషులు,సభ్యులుగుండెల జలందర్ యాదవ్, పంతంగి రాజేందర్ యాదవ్, బైరి రమేష్ యాదవ్, పంచతి జలంధర్ యాదవ్ శివయ్య యాదవ్, సంజీవ్ యాదవ్, ధశరథం యాదవ్, భూమేష్ యాదవ్, స్వప్న యాదవ్, నవ్య యాదవ్ లత యాదవ్, రాద యాదవ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శ్రీరామ్ నగర్ కాలనీలో పాదయాత్ర

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, మార్చ్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఫుడ్ స్టాల్స్, పిజి హాస్టల్స్ లలో ఏ ఎం హెచ్ ఓ తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసిన కార్పొరేటర్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్, సీ బ్లాక్ లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిక్షరించేందుకు కాలనీలో ఏ ఎం హెచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి , జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ రెడ్డి, తదితర జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ముఖ్యంగా కాలనీలో రహదారులపై నీరు నిలువకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మిగిలి ఉన్న రోడ్డు నిర్మాణం చేయాలని, కాలనీలో ఎత్తైన ప్రాంతాలకు మంచీనీరు లోప్రెషర్ సమస్య ఉందని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునీకరించాలని వీధి దీపాల ఏర్పాటు రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను తరలించి కంచే ఏర్పాటు చేయడం, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలు కార్పొరేటర్ దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అన్ని విభాగాల అధికారులతో చర్చించి సమస్యలను వెంటనే పరిక్షరించాలని అదేశించారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిక్షరిస్తానని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిక్షరం కోసమే కాలనీల్లో పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న పిజి హాస్టల్స్, సూపర్ మార్కెట్స్, రెస్టారెంట్స్ లను ఏ ఎం హెచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి తో, జిహెచ్ఎంసీ సంబంధిత వివిధ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. హైజినిక్ మరియు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, సెక్రటరీ క్రాంతి కుమార్, గోపాల్ యాదవ్, సీ బ్లాక్ జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్తా, జైపాల్ రెడ్డి, పివిఎన్ చారి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ శివ కుమార్, కాలనీ అసోసియేషన్



సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో సత్తా చాటిన హైదరాబాద్ లోని బిఎస్ఆర్ మార్షల్ ఆర్ట్స్.



శేరిలింగంపల్లి, మార్చ్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హెచ్ఎంటి హిల్స్ షంషీగూడ లో ఉన్న బిఎస్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ పి భాస్కర్ ఆధ్వర్యంలో విజయవాడలో అజిత్ సింగ్ నగర్ లోని గుజ్జాల సరళ దేవి కళ్యాణ మండపంలో వై ఎం సి ఏ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే కుంఫు వంటి వాటి లో విద్యార్థులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు ఆత్మరక్షణకు ఇవి ఉపయోగపడతాయి అన్నారు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వివరించారు వ్యక్తిగత కథ కటస్, ఫైట్స్ అంశాల్లో పోటీలు నిర్వహించారు సుమారు 600 మంది క్రీడాకారులు తలపడ్డారు, మాస్టర్ పీ భాస్కర్ మాట్లాడుతూ మూడు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మోడల్స్, ఒకటి బ్రాస్ మెడల్స్ సొంతం చేసుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## వెంకటయ్య మృతదేహానికి నివాళులు

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి..**

మాడ్గుల మార్చి 18 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం కోలుకులపల్లి గ్రామానికి చెందిన చాట్ల వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తాజా మాజీ కొలుకులపల్లి ఎంపిటిసి బట్టు కిషన్ రెడ్డి చాట్ల వెంకటయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.తక్షణ ఆర్థిక సహాయంగా మృతుని కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు అంత్యక్రియల నిమిత్తం వ్యక్తిగతంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి జంగయ్య, ఎర్రం



పెద్దయ్య, నాగిల్ల మహేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మ దిన వేడుకలలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, మార్చ్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ డివిజన్ కి చెందిన దాసరి అమర్ నాథ్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి మియాపూర్ లోని అర్.బి.ఆర్ అపార్ట్మెంట్స్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్



గౌడ్ హాజరై కేక్ కట్ చేయించి ఆయనకు శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, కడుకుంట్ల రాంబాబు, కొండ అశోక్ గౌడ్, ఎస్.రాజు రెడ్డి, రాకేష్, ఓంకార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమిని గుర్తించి బోర్డులను ఏర్పాటు చేసిన దేవాదాయ శాఖ అధికారులు...



గండిపేట్, మార్చి 18 (నిజం చెపుతాం): మెహిదీపట్నం నానల్ నగర్ ఫ్లోర్ మిల్ శ్రీ కోవెల రంగనాథ్ స్వామి దేవాలయం చెందిన స్థలాన్ని కబ్జాకు గురికాకుండా దేవాదాయ శాఖ అధికారులు, దేవాదాయకు సంబంధించిన బోర్డును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ శాఖ నగర అసిస్టెంట్ కమిషనర్ టి. శేఖర్ మాట్లాడుతూ కోవెల రంగనాథ స్వామి దేవాలయం కు చెందిన స్థలం సాలార్జంగ్ కాలనీ హనుమాన్ టెంపుల్ వద్ద ఉన్న స్థలం దేవాదాయ శాఖకు చెందినదని తెలిపారు. ఈ స్థలం కబ్జా కాకుండా ముందస్తుగా దేవాదాయ శాఖకు చెందిన స్థలమని బోర్డును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సురేఖ, సూపరింటెండెంట్ సురేందర్, ఈవో సి.వసంత తో పాటు దేవాలయం కమిటీ ప్రతినిధులు నరసింహ, జనార్దన్ లు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంతో యువతకు ఉపాధి

**- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ బాబా..**



మాడ్గుల మార్చి 18 (నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు,ఎస్సీ, ఎస్ టి,బిసి,మైనార్టీ వర్గాలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ ల ద్వారా 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా మాడ్గుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ నాడు భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు ప్రవేశ పెట్టడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చెప్పని అనేక కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు, రాష్ట్ర మంత్రివర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా నిరుపేద విద్యార్థులకు రూ. 91 వేల ఫీజుల చెల్లింపు..



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 18 షాద్ నగర్ పట్టణంలోని ది హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు బొబ్బిలి ప్రవీణ్ విద్యార్థులకు రూ. 91 వేలు ఫీజులు చెల్లించారు. స్థానిక సెంట్ మేరీస్ స్కూల్లో ఈ విద్యార్థులు చదువుతున్నారు. ఎంఈఓ మనోహర్ ద్వారా హెచ్ఎం జగదీష్ కు ఈ మొత్తాన్ని అందజేశారు..

# బిసిల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్..**



మాడ్గుల మార్చి 18 (నిజం చెపుతాం):నాడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేరుస్తూ నేడుఅసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు .ప్రవేశపెట్టి స్పీకర్ ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి స్పీకర్ కు బిసి ప్రజా ప్రతినిధుల తరపున,బీసీ ప్రజాప్రతినిధిగా కాట్ల యాదయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.విద్య,ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లుకు సభ ఆమోదం తెలిపడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ తోపాటు బిసి లకే కాకుండా యస్ సి,యస్ టి,మైనారిటీ,సబ్బండ వర్గాలకు న్యాయం చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు అభినందనలు తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్ లో ఆమోదం తెలిపి,బీసీ వర్గాలకు కొత్త భరోసా నిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# ఈదమ్మ దేవాలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేత



మాడ్గుల మార్చి 18(నిజం చెపుతాం):మండల కేంద్రమైన మాడ్గుల ఈదమ్మ అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మాడ్గుల వడ్డెర సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ జేల్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.హో

# అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలనీ ప్రజావాణి లో పిర్యాదు...




శేరిలింగంపల్లి, మార్చ్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – దర్శనగర్, శేరిలింగంపల్లి, ప్లాట్ నెం. 53, స. నెం. 58/1 లో మిరియాల ప్రీతం నిర్మించిన అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని 'ప్రజావాణి'లో జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసిన 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి.స్టేటస్కోలో నిర్మాణం చేస్తున్న సందర్భంలో కంటెంప్ట్ కూడా ఫైల్ చేసినా బిల్డర్ బాజాప్తా నిర్మాణం చేశాడని కసిరెడ్డి భాస్కరరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.సెల్లార్ తో పాటు అనేక అక్రమ ఫ్లోర్లు నిర్మించడంతో పాటు 53 గజాలు అదనంగా కబ్జా చేశాడనే విషయం టౌన్ ప్లానింగ్ దర్యాప్తులో తేలిందని వెంటనే చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' డిమాండ్ చేసిందన్నారు.హొటల్ పేరు పెట్టి హొటల్ నడుపడం లేదని, కోర్టు కేసు దృష్ట్యా అలా నడుపుతున్నట్టు ఫేక్ హొటల్ సృష్టించాడని 'జనం కోసం' జోనల్ కమీషనర్ కు ఇచ్చిన ఫిర్యాదు పేర్కొన్నారువెంటనే ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని 'జనం కోసం' జోనల్ కమీషనర్ ను డిమాండ్ చేసిందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలుసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- బీసీ సంఘాల నాయకులు%ె %బీసీ ప్రముఖులు, మేధావులు**



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 18 పకడ్బందీగా కుల గణన పూర్తి చేసీ బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, బీసీ ఎమ్మెల్యేలు బీసీ సంఘాల నాయకులు బీసీ ప్రముఖులు, మేధావులు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, వి హనుమంత రావు తదితర బిసి నాయకులు, ప్రజా ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చం ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని తెలంగాణ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర చిరకాలం నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు..

# రాజీవ్ యువ వికాసం యువతకు ఉపాధి వరం

**- రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ..**



మాడ్గుల మార్చి 18( నిజం చెపుతాం): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల యువతకు ఉపాధి మార్గానికి వరం అని రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె పద్మావతిని ఆమె కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు రాజీవ్ యువ వికాసం ద్వారా అందజేస్తున్న ఉపాధి రుణాలను బ్యాంకు లింకేజీ కి సంబంధం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేసే విధంగా కార్పొరేషన్ ఈడీలకు మంత్రులతో జరిగే రివ్యూ మీటింగ్ లో ప్రభుత్వం దృష్టికి తీసుకపోయే విధంగా ఆయా కార్పొరేషన్ ఈడీలు చొరవ చూపాలని ఆయన కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జొన్నల పద్మావతికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హబ్సిగూడ వీధి నంబర్ 1 లో సీసీ రోడ్డు ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

**- కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 18 (నిజం చెబుతాం)హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి హబ్సిగూడ డివిజన్ లోని వీధి నెంబర్ 1 లో సుమారు 28 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి చేయడానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పనలో భాగంగా రోడ్లు వేయిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుల సంజయ్ పటేల్,న్యాలకొండ సుమన్ రావు, బొమ్మగోని రఘుపతి గౌడ్ ,చెల్లోజు ఎల్లాచారి,చింతకింది ప్రవీణ్,రంగరవి,గ్యార రవీందర్, అల్కాపురి సురేష్ కట్ట భాస్కర్,రమేష్ నాయక్, శ్రీనివాస్ ,సుకన్య,కొండేరు స్రవంతి ,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ 18 మార్చ్గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నీ వారి చాంబర్ లో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీ కాంతారావు మరియు ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యెల్ గారు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ గారు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు వీరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# మూగజీవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది



**- కార్పొరేటర్ బన్నాల, సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ వ్యవహరించాలి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 18 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం నాడు ఎల్బీనగర్ జోన్ వెటర్నరీ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు ను కార్పొరేటర్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు వారి సిబ్బంది తో కలిసి ప్రతి సంవత్సరం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మూగ జంతువులకు ముఖ్యంగా వీధి కుక్కలకు ఎండా కాలంలో నీళ్లు లేక ఇబ్బంది పడతాయి అన్న ఉద్దేశంతో నీళ్ల తొట్టిలను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని వివిధ కాలనీల బస్తీల ముఖ్య కూడళ్లలో వారి అసోసియేషన్ అధ్యక్షులకు వారి కార్యవర్గానికి అందజేయడం జరిగింది. చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ , కళ్యాణ్ పూరి కాలనీ, నార్త్ కళ్యాణపురి, బీరప్ప గడ్డ ప్రాంతంలోని బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్, బీరప్ప గడ్డ లో నీ సౌత్ ప్రశాంత్ నగర్, ధర్మపురి కాలనీ సాయిరాం నగర్ కాలనీ ,శ్రీనగర్ కాలనలలో నీళ్లతోట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, మొత్తం శ్రీనివాస్ యాదవ్ , శ్యామ్ కాలనీల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మోతీలాల్ , మధుకర్ రెడ్డి, సబర్ భాష, శేఖర్ రెడ్డి, వికాస్, అమరేందర్ రెడ్డి, శివారెడ్డి, కొండయ్య, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈ వి నర్సింహ రెడ్డి (ఐఏఎస్) ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 18 (నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంత పూర్ ప్రగతి నగర్ గల ఎంపీపీస్ ఇంద్ర నగర్ లో అదనపు తరగతి గదులు ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఈవి నర్సింహ రెడ్డి ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం సమర్పించారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల గల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని నర్సింహా రెడ్డి ఎమ్మెల్యే కు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు ప్రభుత్వ%శీ% చేపట్టాలి**

**- ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు**




బోనకల్: మార్చి 18. నిజం చెపుతాం: ఈ నెల 20న వైరా కమ్మవారి కల్యాణమండపంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏ ఐ కె ఎస్) ఖమ్మం జిల్లా 21 మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు పిలుపునిచ్చారు. గోవిందాపురం (ఎల్) లో యంగల ఆనందరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన సన్నాహాక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి, రైతుల చైతన్యంతో పోరాటాలకు సమయాత్వం చేయనున్నట్టు తెలిపారు. పంటలు రుణమాఫీ, రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేసి రైతుల విశ్వాసాన్ని చాటాలని ప్రభుత్వానికి సూచించారు. మార్క్ పేడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేసి దళారీల చేతిలో బలి కాకుండా రైతులను ఆదుకోవాలి కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సంఘం నాయకులు చింతలచెర్వు మాధారయ్య, పుచ్చకాయలు తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధిర సిడిపిఓ బాల త్రిపుర సుందరి ని మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేష



తల్లాడ మార్చి 18 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా మధిర పట్టణమందు 22 .3.2025/నా వరల్డ్ వాటర్ డే సందర్భంగా మధిర పట్టణమందు మధిర పోలీస్ వారు సిడిపిఓ బాల త్రిపుర సుందరి వారి టీం ఏపిఎం శ్రీనివాసరావు వారి టీము గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ అనిల్ కుమార్ రామకృష్ణ సుదర్శన్ వారి టీం అదే విధంగా లేబర్ ఆఫీస్ ఆఫీసర్స్ మరియు తదితర ఆఫీసర్లను ఈరోజు కలవడం జరిగినది దీని యొక్క ముఖ్యాంశం 22 తారీఖున వరల్డ్ వాటర్ డే అనగా నీటి యొక్క విలువలు ఉపయోగాలు ఎన్ని రకాలుగా ఉపయోగపడతాయి అలాంటి నీరుని ఎలా వృధా చేస్తున్నారు అనే దాన్ని అంశంపై నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు మాట్లాడటం జరుగుతున్నది అందుచేత హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు గవర్నమెంట్ ఆఫీసర్స్ అంగన్వాడీ టీచర్స్ అందరూ 22వ తారీకు ఉదయం 10 గంటలకు మధిర కోర్టు వద్దకు రాగలరని కోరుచున్నాం ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న

# మహిళలే నేటి సమాజానికి రూపకర్తలు..

**- వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు**

**-పలువురు మహిళలకు సన్మానం, కుట్టు మిషన్ల పంపిణీ**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ మార్చి 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మహిళలు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే మెరుగైన సమాజ నిర్మాణం కోసం సమయాన్ని వెచ్చించి లాభాపేక్ష లేకుండా సేవ చేయడం అభినందనీయమని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సాయినగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో ఇరువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి, సమాజ సేవలో వివిధ రూపాల్లో లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవలందిస్తున్న మహిళలను, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్, అంజలిలతో కలిసి సన్మానించి జ్ఞాపికలు అందజేసి మాట్లాడారు. అనంతరం మణుగూరు చెందిన శ్రావణ లక్ష్మి, లావణ్యలకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ... వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరులో సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టారని, మణుగూరులో వాసవీ సురక్ష బస్టాండ్ నిర్మించడం, మణుగూరు ముంపునకి గురైన సందర్భంలోనూ వాసవీ క్లబ్ ఎన్నో విశేషమైన సేవలందించి మణుగూరు ప్రజలకు అండగా నిలిచింది అన్నారు. అలాంటి వాసవీక్లబ్ కు వెన్నంటి ఉండి దాదాపు 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న దోసపాటి వేంకటేశ్వర రావు మణుగూరు వాస్తవ్యులు కావడం మణుగూరు ప్రజల అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్, వనితా వైభవం అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి, జోన్ చైర్మన్ దొసపాటి స్వర ఐపీసీ బండారు నర్సింహారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషుబాబు, జిల్లాపీ ఆర్ ఓకడవెండి విశ్వనాథగుప్తా, మాజీ డిస్ట్రిక్ట్ జోన్ చైర్మన్ దింటకుర్తి బ్రహ్మయ్య, వర్తక సంఘం ఉపాధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, దోసపాటి ధర్మారావు, కంకటాల సాయి క మార్, సముద్రాల కృష్ణమూర్తి, సుగ్గల ఇందుమతి, కొత్తా ఇందుమతి, కేసా రాజేంద్రప్రసాద్, చిత్తలూరి రమేష్, మురహరి, సుగ్గల సూర్యం, వడియాల ప్రభాక ర్ తదితరులు ఉన్నారు.

# బాలమేళా ముగింపు ఉత్సవంలో విద్యాశాఖ అధికారి టి. రమ ని సన్మానించిన జిల్లా కలెక్టర్



భద్రాచలం మార్చి 18( నిజం చెపుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బాలమేళా ముగింపు ఉత్సవంలో భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి. రమ ని సన్మానించిన జిల్లా కలెక్టర్. ఉత్తమ పరివేక్షణ నిర్వహించినందుకు గాను, రాష్ట్ర విద్యాశాఖ అమలు పరుస్తున్న కార్యక్రమాలను మండలంలో అన్ని పాఠశాలలో నిర్వహింప చేసేటట్లు ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్న సందర్భాలను పురస్కరించుకొని ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా టి. రమని మరియు భద్రాచలం మండలం ఉత్తమ పాఠశాలగా ఎంపిక కాబడిన ఎం పి, యు పి ఎస్ జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ ని గౌరవ జిల్లా కలెక్టర్ సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు సహకారము, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారము, జగదీష్ కాలనీ వాసుల సహకారంతో ఈ విజయం సాధించామని విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడం లో జగదీష్ కాలనీ పాఠశాల ఉపాధ్యాయ బృందం ముందుంటుందని తెలియజేశారు.

# సంబరాలు జరుపుకున్నా మణుగూరు కాంగ్రెస్ శ్రేణులు

**- మండల అధ్యక్షుడు పిరనాకి నవీన్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అడవి అభివృద్ధి చైర్మన్ పోదెం వీరయ్య ఆదేశాల మేరకు మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సంబరాలు జరుపుకోవడం జరిగింది అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ నిన్న సోమవారం అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బీసీ కులఘనన బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కుల ఘనన నిర్వహించి అసెంబ్లీ లో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో పెద్ద ఎత్తున సంబరాలు సి ఏం రేవంతరెడ్డి చిత్రపటానికి బి సి నాయకుల తో కలిసి పాలాభిషేకం నిర్వహించి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ తినిపించుకొని సంబరాలు నిర్వహించడం జరిగిందికాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో అలాగే రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి,ఆమోదం కు ఓటు వేసి సహకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేక ధన్యవాదములు అని తెలియజేసారు ఈకార్యక్రమంలోఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్, మండల మహిళ అధ్యక్షురాలు సౌజన్య,జిల్లా కార్యదర్శి కనకలక్ష్మి,మండల నాయకులు పాలమూరు రాజు,గాండ్ల సురేష్,టివి సుబ్బారెడ్డి,పాల్వంచ రాములు,గోరంట్ల కనకయ్య,వెంకట్రావు గౌడ్, బీసీ నాయకులు సోమేశ్వరరావు గౌడ్, గుండగని నాగేశ్వరరావు, సాదిని సీతయ్య, వి, మడడి రాజేష్ మహిళా నాయకురాలు శ్యామల,గౌతమీ, షబానా, పద్మ, రజిత, రవీందర్, రాంబాబు మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అలరించిన పాఠశాల వార్షికోత్సవం

తలమడుగు మర్చి 18 ( నిజం చెపుతాం ) : తలమడుగు మండల కేంద్రం లోని జడ్పీహెచ్ యస్ లో మంగళవారం పాఠశాల వార్షికోత్సవము సంబరం గా నిర్వహించారు దీనికి ముఖ్య అతిథి గా జిల్లా విద్యాధికారి ప్రణిత పాల్గొన్నారు ముందుగా వార్షికోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం విద్యార్థులను ఉద్యేశించి ప్రసంగించారు విద్యార్థులు ఒక్క నిర్థిష్టమైన ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ దానికి అనుగుణంగా చదవాలని జీవితం లో తరగని సంపద కేవలం చదువు మాత్రమే నువ్వు చదువు ను ఎంత ఇష్ట పడి చదివితే అది నిన్ను జీవితం లో అత్యున్నత శిఖరలకు చేర్చి అవకాశం ఉంది ఎటువంటి తప్పటడుగులు వెయ్యకుండా తల్లి తండ్రుల కలలను సాకారం చేసి వారు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టి కన్న ఊరికి కనిపెంచిన వారికీ గౌరవ మర్యాదలు దక్కేలా విద్యార్థులు ముందుకు వెళ్లాలని తెలిపారు ఈ సందర్బంగా విద్యార్థులు సంస్కృతికా ఆట పాటలు ఎంతగానో అలరించాయి ఉల్లాసం గా ఉత్సాహం గా కేరింతలతో విద్యార్థులు ఎంజాయ్ చేశారు ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి వెంకట్రావ్ ప్రధాన ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి ఉపాధ్యాయులు సుమలత కాడే స్వామి గంగన్న లింగ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజేందర్ మురళీధర్ వార్డెన్ నర్సింలు బ్యాంకు అఫ్ మహారాష్ట్ర మేనేజర్ శ్రీకాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణాకు అధికారులు సహకరిస్తున్నారు

**- మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు.**

**- ప్రజాపాలనలో ఇసుక అందని ద్రాక్షల మారిందని విమర్శ.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం : ఇసుక అక్రమ రవాణా పై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ...కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో నడిసే ఈ ఇసుక దోపిడీకి అధికారలు సహాకరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే,బి అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి జిల్లా గోదావరి పరివాహక ప్రాంతం పినపాక ,భద్రాచలం నియోజక వర్గం తో పాటు పెద్దవాగు కిన్నెరసాని గోదావరి ని అడ్డాగా ఇసుక దందా నడుస్తుందన్నారు. పెద్దవాగు పై పినపాక, కరకగూడెం మండలాలలో కిన్నెరసాని పై బూర్గంపహాడ్, గుండాల, పాల్వంచ ,ఆళ్ళపల్లి మండలాలలో పెద్దఎత్తున అక్రమ రవాణా నడుస్తున్నా పట్టించుకునే నాధుడే లేదన్నారు. ఒకపక్క సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఇసుకా సురులపై ఉక్కు పాదం అంటూ ప్రకటనలు చేస్తున్నారని, మరోపక్క లోకల్ క్యాడర్ తో అక్రమ ఇసుక తరలింపుతో జోకర్ మాటలను తలపిస్తున్నాయన్నారు. స్థానిక ప్రజలకు మాత్రం బాత్రూం కట్టుకోవాలన్నా,ఇండ్లు కట్టుకోవాలన్నా ఇసుక బంగారమయ్యిందని,ప్రజాపాలనలో ఇసుక అందని ద్రాక్షల మారిందన్నారు. ఒక్క బూర్గంపహాడ్ లోనే అక్రమంగా ఏడు 7 క్వారీలు చీకటి పడగానే ప్రోక్లైనర్స్ తో యదేచ్ఛగా నడుస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడలంలేదని దానివెనుక ఉన్నదెవరు బయటకు రావాలని డిమాండ్ చేశారు. స్వయంగా నేను ఒక అధికారిని అడగగా పైనుండి ఆదేశం ఇసుక జోలికి వెళ్లవద్దని చెప్పారన్నారు. స్థానిక అవసరాలకు ఇసుక ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారులు కాంగ్రెస్ నాయకుల ట్రాక్టర్లను వదిలేసి సామాన్యుడు ఇసుక కోసం వెళ్తే పట్టుకొని ఎదో సాధించినట్లు అధికారుల వ్యవహారం చూస్తావుంటే రేవంత్ రెడ్డి పాలన 100 యేండ్లు అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. సామాన్యులపట్ల దురుసుగా వ్యవహరించినట్లు ఇసుక దొంగలపట్ల ఎందుకు అంత ఉదాసీనత అని ప్రశ్నించారు. బి అర్ ఎస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసే వదిలేది లేదు – రేగా భవిష్యత్ బి అర్ ఎస్ పార్టీ దేనని ప్రజలను,కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసే అధికారులకు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా వదిలేది లేదని శంకరగిరి మాన్యాలేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 20 యేండ్లు అడ్రెస్ ఉండదని వాళ్ళను నమ్మి దుసుగా వ్యవహరిస్తే మిమ్ములను కాపాడే వారే ఉండరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సంగతి ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని,దొంగలకు కొమ్ముకాసే అధికారులను చట్టపరిధిలో చర్యలు తీసుకోకుండా ఎవరిని వదలమని హెచ్చరించారు.

**అక్రమ ఇసుక దొంగలకు అడ్డుపడదాం...**

పేదలకు ఉచితంగా ఇసుక ఇచ్చే వరకు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు. ప్రజల పక్షాన న్యాయబద్దంగా నిలబడి ఇసుక దొంగలకు అడ్డుపడదామని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వాగు వంకలు గోదావరి పై ఎక్కడ అక్రమ ఇసుక తొలినా అడ్డుకుందామని రాత్రిలేదు, పగలు లేదు ఎక్కడికైనా పోదామని, ట్రాక్టర్లు అడ్డుపెట్టండి నాకు ఫోన్లు చేయాలన్నారు. ఎక్కడ ఇసుక దొంగతనం చేసినా 100 మందికి తగ్గకుండా వెళ్లి అడ్డుకోవాలని అధికారలు ఎందుకు కేసులు పెట్టారో చూద్దామన్నారు. ఇందిరమ్మ ఇండ్లపేరుతో అక్రమ రవాణా అక్రమదారులకు లైసెన్స్ ఇస్తున్నారని,పైలట్ ప్రాజెక్ట్ గ్రామాలకు నిజనిర్ధారణ కమిటీలు నియోజక వర్గాలుగా త్వరలోనే వేసి ఆయా గ్రామాలలో ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం 100 శాతం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుచున్నాయా తేల్చుతామన్నారు. దొంగలకు సహాయపడ్డ అధికారులపై ఉన్నత అధికారులకు తగు చర్యనిమిత్తం ఫిర్యాదు చేస్తామన్నారు. బి అర్ ఎస్ సైనికులు అప్రమత్తంగా ఉండి అక్రమ తోలకాల ఫొటోలు వీడియోలు నాకు పంపించాలన్నారు. పేదలకు ఉచితంగా ఇసుక వచ్చే వరకు ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18 (నిజం చెపుతాం) మామడ మండలం వాస్తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంపూర్ ఆదివాసి గూడెంకి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి పెంబి మండలం నుండి సింగిల్ ఫేస్ విద్యుత్ ఉందని, దీంతో పంటలు సాగు చేసేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాపోయారు. స్పందించిన డీసీసీ అధ్యక్షులు వెంటనే విద్యుత్ డీఈ నాగరాజుతో మాట్లాడారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్తు ఏర్పాటు చేయాలని కోరారు

# ఉగాది కానుకగా నూతన పీఆర్సీ ప్రకటించాలీ..

**రిటైర్డ్ ఉద్యోగ,ఉపాధ్యాయుల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల రత్నాకర్ రెడ్డి**



తలమడుగు మర్చి 18 ( నిజం చెపుతాం ) : తాము అధికారంలోకి వస్తే తక్షణమే ఏకమొత్తంలో 3 డి ఎ లు చెల్లిస్తామనీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలన్నీ పరిష్కరిస్తామనీ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందని కాంగ్రెస్ అనుకున్నట్లే అధికారం హస్తగతమైందీ కానీ ఆశించినట్లు జరగడం లేదు అని ఏద్దేవా చేశారు రత్నాకర్ రెడ్డి ఒకే ఒక్క డిఎ ప్రకటించీ చేతులు దులుపుకున్న ప్రభుత్వం నగదురహిత చికిత్స మాటేలేదు మిగతా డిఎ ల ముచ్చటా లేదు. నూతన పీఆర్సీ ఊసే లేదు 5 డిఎ లూ పెండింగ్ లో ఉన్నవి ఆ డిఎ లు ఎప్పుడూ ఇస్తారో అట్లే నూతన పీఆర్సీ ముచ్చటెప్పుడో కావున ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం నూతన పీఆర్సీ గురించి తగు నిర్ణయం గైకొనాలి అని ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఉద్యోగసంఘాలతో చర్చలు జరిపి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ప్రధానసమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లోనూ నగదురహిత చికిత్స అందించి పెండింగ్ డిఎ లు ప్రకటించాలి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లుగానే 398/-స్పెషల్టీచర్లకు ఎపి. జీఓఎంఎస్.28, 1-3-2019 ప్రకారం నోషనలింక్రిమెంట్లిస్తూ తక్షణమే తగుఉత్తర్వులివ్వాలని కమ్యూటేషన్ కాలన్నీ 11 సంవత్సరాలకూ కుదించాలని గత పీఆర్సీ సిఫారసులమేరకు 20 సంవత్సరాలకే ఫుల్ పెన్షన్ మంజూరు తదితర సమస్యలూ పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల రత్నాకర్ రెడ్డి కోరినారు. ఈ సమావేశంలో అంకత్ రమేష్ టి ముకుంద రావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పట్టి విజయం సాధించాడు...

**- హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన బిట్ల చైతన్య**
**- బాసర జోన్ లో ఓపెన్ విభాగం లో 85 వ ర్యాంక్ తో సత్తా చట్టాడు. హర్షం వ్యక్తం చేసి సన్మానించిన నాయకులు గ్రామస్తులు**

తలమడుగు మర్చి 18 ( నిజం చెపుతాం ) : తలమడుగు మండలం రూయ్యడి గ్రామానికి చెందిన చెందిన బిట్ల చైతన్య ఇటీవల వెలువడిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో సత్తా చాటాడు. బాసర జోన్ ఓపెన్ విభాగం లో 85 ర్యాంక్ తో మెరిసి అందరి చేత శబాష్ అనిపించుకున్నాడు మంగళవారం రూయ్యడి గ్రామం లో ఉద్యోగం సాధించిన బిట్ల చైతన్య ను స్వామి వివేకానంద గ్రంథాలయం లో మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో లో ఆయనను సన్మానించారు. మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ తను అనుకున్న విజయం సాధించే వరకు అలుపెరగకుండా మొక్కవోణీ దీక్షతో పట్టుదలతో చదివి విజయం సాధించిన చైతన్య నేటి యువత కు ఆదర్శం గా నిలిచడని పట్టుదల ని ఆయుధం అయితే విజయం తప్పక లభిస్తుంది అనే సూక్తిని చైతన్య నిజం చేశడాని తల్లితండ్రుల కలలను నెరవేర్చి వారికీ నిజమైన ఆనందాన్ని అందించినందుకు గర్వంగా ఉందని మరింత యువకులకు స్ఫూర్తి దాత గా నిలవడం చాలా ఆనందం అని అన్నారు అలాగే ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన బిట్ల చైతన్య మాట్లాడుతూ పేద వాడు అంటే డబ్బు లేకపోవడం కాదు చదువు లేకపోవడమే నిజమైన పేదరికం అని చదువే ని జీవితం లోని అన్ని అన్నింటికీ మూలం యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి లక్యలను నిర్దేశించుకొని వాటి అనుగుణంగా ముందుకు వెళ్లాలని అలాగే ఉద్యోగ విషయం లో స్వామి వివేకానంద గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడింది గ్రంధాలయనీకి కృషి చేసిన మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి కీ ధన్యవాదలు అలాగే తనను ఎల్లవేళలా ప్రోత్సహించిన తల్లి తండ్రులకు కుటుంబికులకు ఈ



విజయాన్ని అంకితం చేస్తున్నానని అలాగే మిత్రులకు శ్రేయోభిలాషులకు గ్రామస్తులు లకు ధన్యవాదలు తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పుంద్రు పోత రెడ్డి సాంబాశివ్ నిత్యడి అశోక్ గడుగు రాకేష్ బిట్ల చిన్న గంగన్న జువ్వక ఉత్తమ్ లోక ప్రవీణ్ రెడ్డి కుటుంబికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జీవిత భీమా తోనే ఇంటికి ధీమా



లోకేశ్వరం, మార్చి 18 (నిజం చెపుతాం )నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం తానూర్ మండలం మాహాలింగి గ్రామానికి చెందిన తురాటి విఠల్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో 21,803 రూపాయలతో పాలసీ కట్టడం జరిగింది. పాలసీ కట్టిన సంవత్సరం లోపే దురదృష్టవశాత్తు ఇటీవల ఆక్సిడెంటల్ గా మరణం చెందడం జరిగింది. నామినీ అయినటువంటి ఆయన భార్య తురాటి రాణి కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రూ.12,64,000 రూపాయల భీమా చెక్కును అందజేయడం జరిగింది. ఇందులో మొదటి విడతగా 7,60,000 రూపాయలను చెల్లించడం జరిగింది. మిగతా మొత్తం రూ.5,04,000 ని ప్రతీ నెల రూ. 3000 చొప్పున పెన్షన్ రూపంలో రానున్న 14 సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అలాగే లైఫ్ ఇన్సూరెన్స్ అంటే చనిపోయిన తరువాత మన నామినికి వస్తాయని అపోలో చాలా మంది వున్నారని, ఆలా కాకుండా బ్రతికి ఉన్న పెన్షన్ రూపంలో వచ్చే డబ్బులు, మరియు భవిష్యత్తులో పిల్లల చదువుల కొరకు, పెళ్లిళ్ల కొరకు ఉపయోగ పడే మంచి పాలసీలు కూడా ఉన్నాయని, పాలసీల గురుంచి తెలుసుకుని ప్రతి ఒక్కరు జీవిత బీమా చేసుకోవాలని అన్నారు. జీవితంలో మనకు మన తరువాత మన కుటుంబానికి ధీమా ఇవ్వాలని అన్నారు.ఈ కారక్రమంలో ఎ.జి.యం. జి.సతీష్ కుమార్, డి.యం. ఎ.రాకేష్, బ్రాంచ్ మేనేజర్ కె.రవి ,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణ, డెవలప్మెంట్ ఆఫీసర్స్ జెట్ల నారాయణ, జైసాగర్, శిరీష రెడ్డి, గ్రామ సర్పంచ్ శేఖర్ రెడ్డి , ఎం.పీ.పీ. లలిత భోజన్న మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ , గ్రామస్థులు, ఉద్యోగులు, డెవలప్మెంట్ ఆఫీసర్ లు, సేల్స్ ఆఫీసర్ శాపురం రాజు, నవీన్ లు పాల్గొన్నారు.

## యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్యాడ్ల పంపిణి



తలమడుగు మర్చి 18 ( నిజం చెపుతాం ) : ఖోడదు గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో లో మంగళవారం జడ్పీహెచ్ యస్ ఖోడదు లోని విద్యార్థుల కు పరీక్ష సామాగ్రి ప్యాడ్ స్కేల్ పెన్నులు స్కీచెస్ లను పంపిణి చేశారు. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లితండ్రులు చెప్పిన విధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు హెచ్ఎం కృష్ణ కుమారి మాట్లాడుతూ సామజిక సేవలో యూత్ ముందుకు వచ్చి ప్యాడ్ ల పంపిణి నిర్వహించడం చాలా అభినందనీయం అని తెలిపారు ఈ కార్యక్రమం లో పలు యువజన సంఘాల సభ్యులు వినాయక్ సుద్దాల శివ కుమార్ నరేష్ స్కూల్ చైర్మన్ రమా ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగం సాధించిన చైతన్య ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 18 (నిజం చెపుతాం)ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడి గ్రామానికి చెందిన బిట్ల పెద్ద గంగన్న కుమారుడు బిట్ల చైతన్య హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా ఉద్యోగం సాధించిన సందర్భంగా స్వామి వివేకానంద గ్రంథాలయంలో మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. గత సంవత్సరం గ్రంథాలయానికి గోక గణేష్ రెడ్డి గారు 50,000 వేల రూపాయలు దాతలు ఇచ్చిన సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గారిచే ప్రారంభించిన గ్రంథాలయంలో చదివి చైతన్య ఉద్యోగం సాధించాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతారెడ్డి, గోనెల గంగన్న, బిట్ల చిన్న గంగన్న, కరోబార్ సంజీవరెడ్డి, కాంతారావు, వెంకటేష్ యాదవ్, ఎన్ అశోక్, లోక ప్రవీణ్ రెడ్డి, గాజుల సాంబశివ్, గొక ప్రకాష్ రెడ్డి, గోక దేవా రెడ్డి, టీ, గంగారెడ్డి,ఉత్తం, మోహన్, మల్లేష్, బైండ్ల సుభాష్,సాయి కిరణ్, మహేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## 14 లక్షల రూపాయలు డ్రైన్ సిసి రోడ్డు కోసం సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని బోసి గ్రామస్తులు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18 (నిజం చెపుతాం) మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డి నివాసంలో తానూరు మండలంలోని బోసి గ్రామానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు 14 లక్షల రూపాయలు డ్రైన్ మరియు సిసి రోడ్డు కోసం సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి గ్రామస్తులకు అందజేయడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మొదలు మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ గడ్డన్న కాకా నుండి ఇప్పటి వరకు తన సొంత ఊరి లాగా చూస్తూ గ్రామం యొక్క అభివృద్ధి కి చేస్తున్న కృషిని ఎల్లా వేళల మారవా కుండా ఉంటామని అన్నారు.మాజీ శాసనసభ్యులు

# అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు మాట్లాడుతున్న బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 18 (నిజం చెపుతాం)గురుకులాలు ఆశ్రమ పాఠశాలలకు మహర్దశ వచ్చింది రేవంత్ రెడ్డి సర్కారు వచ్చినాకేహాస్టల్లో మౌలిక వసతులు కల్పన, మేస్ చార్జీల పెంపు కాంగ్రెస్ ప్రభుత్వ హయం లోనే జరిగిందిఉన్నత విలువలు కలిగిన విద్య, పౌష్టికాహారం రెసిడెన్షియల్ లలో అందుతుందికేటీఆర్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం తప్ప సొంత తెలివితో మాట్లాడటం లేదుబోథ్ నియోజకవర్గ విద్యార్థి లోకానికి శాసనసభ్యులు క్షమాపణలు చెప్పాలి తెలంగాణ రాష్ట్ర ఉన్నత చట్టసభ అసెంబ్లీ సాక్షిగా బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ వాస్తవ పరిస్థితులను కప్పిపెట్టి పూర్తి అబద్దాలను మాట్లాడుతూ విలువైన శాసనసభ సమయాన్ని వృధా చేయడమే కాకుండా, శాసనసభ్యులను మంత్రులను పక్కదోవ పట్టించే ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎన్నుకొని వికృత రాజకీయాలకు తెరలేపారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి పేర్కొన్నారుఈ సందర్భంగా భోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలో అరకొర వసతులు నడుమ వెళ్లదీయాల్సిన గడ్డు పరిస్థితులు విద్యార్థులు ఎదుర్కొన్నారని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆహ్లాదకర వాతావరణంలోనికి పలు గురుకులాలను మార్చామని, అదే కాకుండా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వ్యవస్థ తీసుకువచ్చి నియోజకవర్గంలో దాదాపు 25 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగే విధంగా నిర్మాణాలు జరగబోతున్నాయని వాటికి సరిపడా నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలుసుకోవాలని సూచించారు అసెంబ్లీలో మాట్లాడుతూ ఇచ్చోడ మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాలలో చనిపోయిన విద్యార్థి లాలిత్య పాముకాటుతో మృతి చెందిందని అబద్ధాలు మాట్లాడటం విచారకరమని పోస్టుమార్టం రిపోర్టు ప్రస్తుతానికి రాలేదని ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాక ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఆశ్రమ పాఠశాలల మీద నమ్మకం కోల్పోయే విధంగా మాట్లాడారని మాండిపడ్డారువసతులు లేక పాఠశాలల గోడలు దున్నుకుతున్నారని మాట్లాడటం విడ్డూరమని ఆశ్రమ పాఠశాలలో, రెసిడెన్షియల్ పాఠశాలలో పేద ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల పిల్లలే ఉంటారని వారిని అవమానపరిచినట్టేనని, నియోజకవర్గ విద్యార్థి లోకానికి



క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారుతన శాసనసభ నియోజకవర్గంలో ఏ ఒక్కరోజు కూడా సంక్షేమ హాస్టల్లో భోజనం చేయడం కానీ, బస చేయడం కానీ తెలియని ఎమ్మెల్యే అసెంబ్లీ సాక్షిగా అవాకులు చెవాకులు పేలారని వాటిని మానుకోవాలని నియోజకవర్గ ప్రజల తరఫున తాము సూచిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, షేక్ షాకీర్,కేంద్రే మదవరావు,గడ్డల నారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు శంకర్ పై సస్పెండ్ ఎత్తివేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18(నిజం చెప్పుతం)మహిళా ఉపాధ్యాయురాలని కులం పేరుతో వేధించి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ఉపాధ్యాయులు అవసరాల కోసం ఒళ్ళు అమ్మకుంటారని అవమానించి, ఇబ్బందులకు గురిచేసిన ముగ్గురు నిట్టూరు గ్రామ ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి,నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ శ్రీ వడ్డేపల్లి రామచందర్ గారిని కలిసి వినతి పత్రం అందజేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులుఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, 17,09,2025 నా నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని, రామగుండం ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లో కలవడం జరిగింది, పెద్దపెల్లి జిల్లా నిట్టూరు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్సీ మాల కులానికి చెందిన ఉపాధ్యాయురాలని ఎస్సీ కులం పేరుతో దూషణ చేస్తూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయురాలను,అవమానించిన నిట్టూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద అరెస్టు చేయాలని కమిషన్ సభ్యులకి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు,మహిళ ఉపాధ్యాయురాలని ఎస్సీ ఎస్టీ కులం పేరుతో వేధించిననిట్టూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు రోహిత్ కుమార్, ఆర్, వినోద్ కే సమ్మయ్య తక్షణమే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అంతేకాకుండా కులం పేరుతో దూషించిన వారిని అరెస్టు చేయించాలని విజ్ఞప్తి చేశారుఎస్సీ ఎస్టీ,మహిళా ఉపాధ్యాయురాలని అవసరాల కోసం ఒళ్ళు అమ్ముకుంటారని, కులం పేరుతో వేధించిన ముగ్గురు ఉపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలి, సంబంధిత పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు డీఈఓ కు ఆదేశాలు ఇవ్వాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామచందర్ కి, ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు, తప్పు చేసిన వారు పాఠశాలలో విధులు నిర్వహిస్తుంటే ఎలాంటి తప్పు చేయని బాధిత ఉపాధ్యాయురాలి భర్త లింగమల శంకరయ్యను అకారణంగా సస్పెండ్ చేయడం దారుణం అన్నారు, కుట్రపూరితంగా వ్యవహరించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత వారి తల్లిదండ్రుల చేత ధర్నాలు చేయించి శ్రీ,లింగమల్ల శంకరయ్య పై తప్పుడు ఫిర్యాదు చేయించిన ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది, నిట్టూరులోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కానీ, విద్యార్థినీ విద్యార్థుల చదువు విషయంలో కానీ, పాఠశాలకు సంబంధించిన పుస్తకాల విషయంలో కానీ ఏనాడు రోడెక్కని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను రెచ్చగొట్టి ప్రభుత్వ పాఠశాలకు తాళం వేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్కు డీఈఓ కు తగిన ఆదేశాలు ఇవ్వాలని సంబంధిత ఉపాధ్యాయులను సస్పెండ్ చేయించాలని వినతిపత్రంలో కోరడం జరిగింది, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని కలిసిన వారిలో, ఆల్



ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కురుమ పల్లి మాజీ సర్పంచ్, శ్రీ మామిడిపల్లి బాపయ్య , సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మార్నింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బూడిద రాజయ్య ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జిల్లా కమిటీ కో కన్వీనర్ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీ ఆకునూరి బాల అంకుష్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శ్రీ ఎక్కిరాల రమేష్ తదితరులు ఉన్నారు

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయండి

**- జిల్లా కలెక్టర్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం**
**గ్రామాల్లోకి వెళ్లి పరిస్థితులను చక్కదిద్దండి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



మరి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18 (నిజం చెపుతాం)బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని, ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, ఉపాధి హామీ పని దినాలు పెంచాలని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కోరింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని ప్రస్తుతం వస్తున్న నీరు మానవ అవసరాలకు, పెంపుడు జంతువులకు సరిపోవటం లేదని, గ్రామాలకు దగ్గర అందుబాటులో ఉన్న రైతుల పొలాలలో నుంచి నీటిని గ్రామ ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది పర్వత ప్రాంతాల్లో నీటి నిల్వలు పెంచడానికి చెక్ డాంలను కుంటలను ఏర్పాటు చేయాలని అన్ని అనుమతులు వచ్చే విధంగా పంచాయతీరాజ్ ఫారెస్ట్ రెవెన్యూ అధికారులను ఆదేశించాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి కంపానిధులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పందిస్తూ అక్కడే ఉన్న మిషన్ భగీరథ అధికారులను, మండల ఎంపీడీవో లను తక్షణమే గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని వాటికి సంబంధించిన నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారుఈ సందర్భంగా కలెక్టర్ ని కలిసిన వారిలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, ఇచ్చోడా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమురం సత్యవతి కోటేశ్వర్, అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ పిఏసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, షేక్ అబుద్, జ్యోతిరాం తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ జిల్లా మానవ హక్కుల సంఘం చైర్మన్ గా బైండ్ల శ్రీనివాస్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 18 (నిజం చెపుతాం)జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ ఎం ఏ సలీం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ సయ్యద్ హైదర్ సమక్షంలో లో నిర్మల్ జిల్లా మానవ హక్కుల సంఘం ఛైర్మన్ గా బైండ్ల శ్రీనివాస్ ని నియమించి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఛైర్మన్ సలీమ్ ఆదేశానుసారంగ వారి మార్గదర్శకాలను పాటిస్తూ, వైస్ ఛైర్మెన్ సయ్యద్ హైదర్ నమ్మకాన్ని గౌరవిస్తూ మానవ హక్కుల పరిరక్షణ కు తన శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలొ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు సీ హెచ్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆశ వర్కర్ల డిమాండ్ల పర్మిషన్ కొరకై వినతి



నిర్మల్ జిల్లా బ్యూరో, మార్చి 18(నిజం చెపుతాం).విషయం:- ఆశా యూనియన్ (సీ.ఐ.టీ.యూ) రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారంఆశా కార్యకర్తల హక్కుల సాధన కోసం ఈనెల లితేదీలు:17,19,21,మరియు 24,లిఇలా నాలుగు రోజుల పాటు వివిధ కార్యక్రమాల నిమిత్తం మాకు పర్మిషన్ మంజూరు గురించి.1) ఈనెల 17:03:25 రోజు అన్ని మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేయుట గురించి2)తేది:19:03:25 బడ్జెట్ ప్రకటించే రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయుట గురించి. 3)తేది:21:03:25 రోజున ఆలిండియా కమిటీ పిలుపుమేరకు పీ.హెచ్. సి,మరియు సబ్ సెంటర్ లముందు ప్లే కార్డ్స్ తో నిరసన తెలుపుట గురించి 4) తేది:24:03:25 రోజున చలో హైదరాబాద్ కోఠి కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం ఉంటుంది.ఈరకంగా దఫదఫాలుగా ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్ల గురించి రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరసనలకు మీ తోడ్పాటు అందించి మాకు పర్మిషన్ మంజూరు చేయాలని మనవి చేస్తున్నాము.

# రైతులకు ఎకరాకు 25 వేల నష్టపరిహారం అందించాలి



## - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య

తుంగతుర్తి మార్చి 18 నిజం చెపుతాంకాంగ్రెస్ పార్టీ తెచ్చిన కృత్రిమ కరువు వల్ల తుంగతుర్తి ప్రాంతం లో యాసంగి వరి పొలాలాన్ని ఎండి పోయి రైతులు బేంబేలు ఎత్తు తున్నారని నష్టపోయిన రైతుకు ఎకరాకి 25వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వాన్నించాలని కోరారు . మంగళవారం ఉదయం తుంగతుర్తి గ్రామంలో ఎండిన పొలాలను పరిశీలించిన బిఆర్ఎస్ శ్రేణులు మండల బృందం నిరసన తెలియ చేశారు. గత మూడు రోజుల క్రితం తుంగతుర్తి లో సభకు హాజరైన మంత్రులకు. ఎమ్మెల్యేలకు ప్రాంత రైతుల గోస వినపడలేదని ఎద్దేవా చేశారు. ఏప్రిల్ నెల వరకు పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ జలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్. కేతిరెడ్డి గోపాల్ రెడ్డి దొంగరి శ్రీనివాస్. మండల నాయకులు తునికి సాయిలు. గాజుల యాదగిరి. గోపగాని రమేష్. మల్యాలా రాములు గుగులోతు రవి. కడారి దాసు. అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. గోపగాని వెంకన్న. లతిబ్.విజయ్.. ఆకారపు భాస్కర్ బోయిని భాస్కర్. బోయిని కొమరయ్య. తదితరులు పాల్గొన్నారు..

# జానపహాడ్ రోడ్ లో ట్రాఫిక్ సమస్యను పర్యవేక్షించిన ఎస్సై రవీందర్, కమిషనర్ అశోక్ రెడ్డి




నేరేడుచర్ల మర్చి,18( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల పట్టణ పరిధిలోజాన్పాడు రోడ్లో టాపిక్ సమస్యని తోపుడు బండ్ల ద్వారా వచ్చే ట్రాఫిక్ సమస్య నడిరోడ్డుపై తోపుడు బండ్లు కొబ్బరికాయల వ్యాపారం వాళ్ళ ట్రాఫిక్ సమస్యను పర్యవేక్షించిన మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి స్థానిక ఎస్. ఐ ఏ. రవీందర్ జానపహాడ్ రోడ్ లో గల ట్రాఫిక్ సమస్య తోపుడు బండ్లు ద్విచక్ర వాహన పార్కింగ్ గురుంచి రోడ్ ట్రాఫిక్ సమస్య స్థానిక పర్యవేక్షించడంజరిగింది

# చిలుకూరు కాలవోడ్డు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామికి , సుబ్రహ్మణ్య స్వామి కి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు



కోదాడ రూరల్ న్యూస్ చిలుకూరు, మార్చి 18( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామ పరిధిలో కొన్ని శతాబ్దాలుగా కొలువై ఉన్న చిలుకూరు కాలవోడ్డు శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో ఫాల్గుణ మాసం, మార్చి నెల 18 వ తేదీ, 3 వ, మంగళవారం, చవితి తిథి, సందర్భంగా మన చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో , ఉదయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కి, మరియు శ్రీ ఆంజనేయ స్వామి వారి కి చిలుకూరు వాస్తవ్యులు శ్రీ కొడారు శ్రీనివాస్ రావు సావిత్రి దంపతులు, వారి కుమారుడు నరేష్, వారి కుటుంబ ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం తో సకల శుభాలు కలగాలని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీరామ నామం పలుకుతూ , ఉదయం స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు పూజలు, తమలపాకులు తో ఆకు పూజలు నిర్వహించారు. ఆలయం అర్చకులు స్వామి వారి దివ్య ఆశీస్సులు తో భక్తులు అందరికీ సకల శుభాలు కలగాలని ఆశీర్వదించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అన్నప్రసాదాన్ని దాతలు సహకారం తో చిలుకూరు వాస్తవ్యులు కొడారు శ్రీనివాసరావు సావిత్రి దంపతులు కుటుంబ సభ్యులు మరియు కోదాడ వాస్తవ్యులు శ్రీ కృష్ణారెడ్డి దంపతులు వారి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా



అన్నదానం కొరకు సహకారం అందించారు. ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయం అర్చకులు రజినీకాంత్ ఆచార్యులు అన్నదాతలకు స్వామి వారి దివ్య ఆశీస్సులు తో, శేష వస్త్రం తో సన్మానం చేసారు. ఆలయం ఛైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య సమ్మిరెడ్డి, వీరభద్రం ,శ్రీనివాసరావు, లక్ష్మి, రోజా భవాని, మంగమ్మ, సుజాత, పద్మ, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రాకుండా ఉండాలంటే...

## - పరిశుభ్రమైన నీరు, గాలి, ఆహారపు అలవాట్లతో.. క్యాన్సర్ దూరం

తుంగతుర్తి మార్చి 18 నిజం చెబుతాంచాలా మంది క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఏం చేయాలని నన్ను అడుగుతున్నారు. క్యాన్సర్ వ్యాధి సాధారణమైన ఈ రోజుల్లో.. దానిని నివారించడం ఓ కత్తి మీద సామే. కానీ మన ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ మహమ్మారి నుండి తప్పించుకోవచ్చు ముఖ్యంగా ఇంట్లో చేసిన వంట" మాత్రమే తినాలి. ఈ మాట ఒక్క వాక్యంలోనే ఉంటుంది.కానీ ఆచరించటం పరగడుపున గుప్పెడు వేపాకు తిన్నంత కానీ ఆచరించితే మాత్రం క్యాన్సర్ దరిచేరకుండా ఉండాలంటే తప్పదు మరి. చక్కెర వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయంగా బెల్లం, పటిక బెల్లం వంటివి వినియోగించాలి..జీవితంలో ఎప్పుడూ జబ్బు పడకుండా ఉండాలంటే చక్కెర మానేయాలి. ఒక టేబులు స్పూన్ చక్కెర గనుక మనం తీసుకుంటే అది రెండు గంటల్లో మన దేహం మొత్తం వ్యాపిస్తుంది. మానవ శరీరంలో జరిగే జీవక్రియల్లో అసమతూల్యాన్ని కలుగజేస్తుంది. శరీర అవయవాలన్నీ బలహీనమవుతాయి. వివిధ రకాల ఇన్ఫెక్షన్లు సోకుతాయి. అల్సర్లు వస్తాయి. ఒక్క టేబుల్ స్పూన్ చక్కెర తోనే ఇన్ని అనర్థాలు ఉంటే ఐదారు టేబుల్ స్పూన్ల చక్కెర వినియోగించే ఒక కూల్ డ్రింక్ తాగితే శరీరం ఇంకెన్ని వ్యాధుల బారిన పడాలో అర్థం చేసుకోండి. చక్కెర కు బదులు పటిక బెల్లం, ముడి బెల్లం, తేనెను కూడా ఉపయోగించొచ్చు. ఖర్జూర పండ్లను ఎండపెట్టి పొడిగా చేసి వాడుకోవచ్చు.పాలిష్ బియ్యానికి బదులు ముడి బియ్యాన్ని వాడాలి. మైదా పిండితో తయారయ్యే నూడిల్స్, బ్రెడ్, రస్క్ లు, సేమియా, కేకులు, బిస్కట్లకు దూరంగా ఉండాలి. బొంబాయి రవ్వకు బదులు గోధుమ రవ్వ వాడాలి. జంక్ ఫుడ్ తినడం మానేయాలి.. మీరు ఇవన్నీ మానేస్తే క్యాన్సర్ కణం దానంతట అదే చస్తుంది.40 సంవత్సరాల క్రితం మేము ఆచరించిన ఆహారపు అలవాట్లు, జీవన విధానం అలవాటు చేసుకుని ఆచరించడానికి ప్రయత్నించండి.ఏం తినవచ్చు ఏం తినకూడదు అని ఆలోచించక్కర్లేదు. ఫాస్ట్ ఫుడ్ , జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ ,మైదాతో చేసిన ఆహారం,పంచదార,ఫ్రిజ్ లో ఆహారం పదే పదే వేడి చేసుకొని తినటం వంటివి పూర్తిగా వదిలేయండి.ఎక్కువగా మాంసాహారం తినవద్దు.అన్నం హ్యాపీగాతినండి కానీ, కూర ఎక్కువ తినండి, శరీరానికి కాస్త వ్యాయామం ఇవ్వండి. ఫోన్ మాయలో పడి మంచినీళ్లు త్రాగటం మర్చిపోకండి, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు ఉన్నాయి కానీ గుర్తుపెట్టుకోవాల్సింది ఒకే ఒక



విషయం అప్పటి జీవన విధానాన్ని ఆహారపు అలవాట్లను ఆచరించండి.మంచి నిద్ర ఆహారం తో పాటే ముఖ్యమయినది. ఏ వ్యాధి వస్తే ఏం తినాలి, ఏ వ్యాధి రాకుండా ఉండాలంటే ఏం తినకూడదు, అని రకరకాల సూచనలు పాటించకుండా ముందు మీ ఇమ్యూనిటీని పెంచుకునేలా శరీరాన్ని మలుచుకొండి ఇక మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే..... మరి ప్రతి ఒక్కరు ఆచరిద్దామా....డాక్టర్ చింతమల్ల నిర్మల్ కుమార్.తుంగతుర్తి ఏరియా దవాఖాన సూపరిండెంట్

# పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు









నేరేడుచర్ల మార్చి 18 నిజం చెపుతాం న్యూస్: మండలకేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మాజీ కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్ రెడ్డి,రణపంగ నాగయ్య,టౌన్ ఎస్సై రవీంద్ర నాయక్,యంపిడిఓ శ్యామ్ సుందర్ రెడ్డి,మండల విద్యాధికారి పి.సత్యనారాయణరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ, పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో జరపడం అభినందనీయమన్నారు సమగ్ర విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్తు నాయకులను రూపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో గోప్పదన్నారు. విద్యార్థులను ముగ్ధులను చేసే, సాంస్కృతిక,నాటక నృత్యాలు ,బుర్ర కథ కళాకారులు దొంతగాని వెంకటేశ్వర్లు, పి సైదులు, ఎస్ కృష్ణయ్యల బుర్రకథ ప్రదర్శన పిల్లలను,ఆహుతులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ప్రతి ప్రదర్శన వెనుక విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కృషి ప్రతిబింబిస్తుందని, హాజరైన ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేసిందని అన్నారు.వార్షికోత్సవం గడిచిన సంవత్సరంలో సాధించిన విజయాలను వేడుకగా జరుపుకోవడమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలకు వేదికగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు, యం సైదులు, రషీద్ ఖాన్, ఎం జానకి రాములు, ఆర్ శౌరి, కే వెంకటేశ్వరరావు, ఏ అన్నపూర్ణ, ఎన్ నరసింహారావు, ఎం మాధవి, ఎం నాగమణి, ఎస్ డి అశ్రున్, ఎన్ వెంకటేశ్వర్లు, ఎం భానుమతి, వై జానయ్య, కే వెంకటరెడ్డి, బి బికోజీ, యం యాదగిరి, ఈ.రామ్మూర్తి, ఎం బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు నగేష్, లాలు సాహెబ్, విజయలక్ష్మి బి, సరస్వతి, వెంకటేశ్వర్లు మరియు పూర్వ విద్యార్థులు కొదమగుండ్ల నగేష్ సాయి, చక్రవర్తి, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణే లక్ష్యం.... ఎట్టి పరిస్థితుల్లోను మడమతిప్పం..

## - ఎమ్మార్పీఎస్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన బీసీ నేత ధనుంజయ నాయుడు

నెరేడుచెర్ల మర్చి 18 నిజం చెపుతాం న్యూస్: ఎస్సీల ఏ,బి,సి,డి వర్గీకరణే లక్ష్యంగా ముందుకు సాగాలని అందుకు ఎంఆర్పిఎస్ వారు చేస్తున్న దీక్షకు బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణంగా అండగా నిలబడుతుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న మహత్తర పోరాటం విజయాల అంచుకు చేరిందని ఈరోజు శాసనసభలో చర్చ జరుగుతుందని రాబోయే కొద్ది రోజుల్లో బిల్లుకు ఆమోదముద్ర వేసి కేంద్రానికి పంపించేందుకు రాష్ట్ర



ప్రభుత్వం కృషి చేస్తుందని అటు బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఇటు ఎంఆర్పిఎస్ ఎ,బి,సి,డి, బిల్లు ఒకే సమావేశంలో ఆమోద ముద్ర పడటం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల విజయంగా భావిస్తున్నామని ఆయన ఆనందం వెలిబుచ్చారు గత ఎనిమిది దశాబ్దాలుగా మాదిగలు వివక్షతకు అణచివేతకు గురవుతున్నారని, విసిగి వేసారిన మాదిగలు ఉద్యమ బాట పట్టి విజయం సాధించారని, ఎమ్మార్పీఎస్ సాధించే విజయాలను అన్ని ఉధ్యమపార్టీలు గమనంలోకి తీసుకొని మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి పోరాటం చేయాలని ఆయన సూచించారు. దీక్షా శిబిరం లో ఎమ్మార్పీఎస్ సీనియర్



నాయకులు ఇంజమూరి మల్లయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్లమూడి ఉపేందర్ మాదిగ,,,,యల్ నాగార్జున నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ పట్టణ ఉపాధ్యక్షుడు వెంకన్న మాదిగ సీని యర్ నాయకులు ఆవిరెళ్ళ గురవయ్య ప్రభాకర్ పాల్వాయి సుదర్శన్ పవన్ సందీప్ నవీన్ పాల్వాయి ఉదయ్ పాల్గొన్నారు

# సోమవారం గ్రామంలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ పనులు ప్రారంభం



నెరేడుచెర్ల మర్చి 18 నిజం చెపుతాం న్యూస్:రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి సహాయ సహకారాలతో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులతో నేరేడుచర్ల మండల పరిధిలోని సోమవారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రహీం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే రహీముద్దీన్ కృష్ణారావు , నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ , సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు పెదపంగ ప్రవీణ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్ , వెంకయ్య , చాంద్నియా , అజీద్ , మామిడి శ్రీను , గోపి , సైదులు , వెంకటేశ్వర్లు , విజయ్ , గఫర్ , నహీం , ఈశ్వర్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పరికరాలు పంపిణీ



గరిడేపల్లి మార్చి 18 (నిజం చెబుతాం)సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో ఉపయోగపడే పరీక్ష ప్యాడ్ ,బ్లూ పెన్స్5 ,బ్లాక్ పెన్ 1, లాంగ్ స్కేల్ 1 , పెన్సిల్ 1, జామెట్రీ బాక్స్, తదితర వస్తువులను విద్యార్థులకు పంపిణీ చేయగా మంగళవారం గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఎమ్ ఈ ఓ, ప్రధానోపాధ్యాయులు, పానుగోతు ఛత్రు నాయక్ విద్యార్థులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు, కేజీబీవీ, మోడల్ స్కూల్ లకు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు వాటర్ క్యాన్సు, మ్యాట్, బ్యాక్ గ్రౌండ్ డెకరేషన్ క్లాత్ లను పదవ తరగతి విద్యార్థులు అందజేశారు.

# ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ వారు సిఐ శివశంకర కు ఘన సన్మానం



కోదాడ, మార్చి 18 (నిజం చెపుతాం) కోదాడ పట్టణంలో వేంచేసియున్న శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవాలయ పాలకవర్గం కోదాడ పట్టణ నూతన సిఐ ని ఘనంగా సన్మానించారు. మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పట్టణ సీఐ శివశంకర్ ను ఆలయ పాలకవర్గ సభ్యులు పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవ అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కుర్రి గోపులు మాట్లాడుతూ.. పట్టణంలో శాంతియుత వాతావరణంలో ప్రజల జీవన ప్రమాణాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో సాగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ శివశంకర్ మాట్లాడుతూ.. భగవంతుని కృపతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా పాడి పంటలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, ప్రమాద రహిత పట్టణంగా కోదాడని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తుల సంచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వంగవీటి శ్రీనివాస్, వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, పెదనాటి నరసింహారావు, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, వేమూరు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు రాష్ట్రస్థాయి బహుమతులు



హుజూర్ నగర్ మార్చి 18 నిజం చెపుతాం న్యూస్ కోదాడ లోమూడు రోజుల నుండి జరుగిన రాష్ట్రస్థాయి ప్రభుత్వ పెన్షనర్ల క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో హుజూర్నగర్ కు చెందిన పలువురు క్రీడాకారులకు రాష్ట్రస్థాయి బహుమతులు లభించాయి. క్యారమ్స్ లో రాష్ట్రస్థాయిలో హుజూర్నగర్ కు చెందిన వర్ర వెంకట్ రెడ్డి, కోదాడకు చెందిన నరసింహారావు లకు ప్రథమ బహుమతి లభించింది. చెస్ పోటీలో పారుపల్లి చంద్రశేఖర్ కు మూడవ బహుమతి, లభించించగా ఏకపాత్రలో ధర్మూరి వెంకటేశ్వర్లకు ప్రథమ బహుమతి కవితల్లో నందిగామ రత్నకుమార్ కు తృతీయ బహుమతి లభించింది. వీరంతా సూర్యాపేట జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్రస్థాయిలో హుజూర్నగర్ కు నాలుగు బహుమతులు లభించడం పట్ల హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చెన్నా సోమయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డిలు హర్షం చేశారు. విజేతలకు నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన శ్రీపాదరెడ్డి, రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు దామోదర్ రెడ్డి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్యలు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయం శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ మార్చి 1 8 నిజం చెపుతాం న్యూస్బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహూర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును ఈరోజు 18-04-2025 మంగళవారం సమయము ఉదయం 9-00 గంటలకు జరిగినది, ఈ కార్యక్రమానికి సహకరించినవారు:-గోపగాని యాదగిరి ధర్మపత్ని మాధవి లత దంపతులు. మమునూరు వెంకటేశ్వర్లు ధర్మపత్ని రాణి దంపతులు. కోగంటి రంగ రామానుజన్ ధర్మపత్ని నీరజవల్లి దంపతులు. మంచాల శ్రీధర్ ధర్మపత్ని కవిత దంపతులుఈ కార్యక్రమంలోలి ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని గురవయ్య. బాల బోయిన వెంకన్న. గోవర్ధన్. ములయ చారి. సత్యనారాయణ. నాగరాజు. వీరమ్మ. పద్మ. భవానిఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్ళలో మిలర్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలి



కోదాడ, మార్చి 18 (నిజం చెపుతాం)వరి కోతలు మొదలయ్యాయని, తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మిలర్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. మంగళవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణకు రైస్ మిలర్లు, కమీషన్ ఏజెంట్లు మద్దతు ధర చెల్లించకుండా తరుగు పేరుతో తూకాన్ని తగ్గిస్తూ రైతాంగాన్ని దోపిడీ చేస్తున్న తీరును వివరించారు. ఈ దోపిడీని అరికట్టాలంటే తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధుల సమక్షంలో రైస్ మిలర్స్ అసోసియేషన్, కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులతో ఆర్డీవో ఒక సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని, పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించాలని కోరారు. అలా చేయని పక్షంలో మిలర్ల దోపిడీకి గురై అమాయక రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.

# ముఖ్యమంత్రి గారిని కలిసిన అఖిలపక్షంతో గుమ్మడి నరసయ్య



**- సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ కు ఇవ్వాలి**

**- ఇల్లందు రెవెన్యూ డివిజన్ తో పాటు కొమరారం బోడు మండలాలను ఏర్పాటు చేయాలని**

ఇల్లందు మార్చి 18 ( నిజం చెపుతాం న్యూస్)ఈరోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సీఎం గారి చాంబర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలసిన ఇల్లందు అఖిలపక్షంతో గుమ్మడి నరసయ్య అనంతరం ముఖ్యమంత్రి గారికి వివరిస్తూ చరిత్ర కలిగిన ఇల్లందును, రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని,కొమరారం, బోడు, నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలన్నారు. సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గంతో పాటు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు రాకుండా చేస్తున్నారన్నారు. ఇప్పుడు కాకపోతే ఎప్పుడూ కూడా ఈ నియోజకవర్గాలకి నీళ్లు వచ్చే అవకాశము లేదన్నారు. ఈ నియోజకవర్గాలకు గోదావరి జలాలను అందించాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయారు. ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ, ఇరిగేషన్ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని, అఖిలపక్షం ఏర్పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలను, అధికారులను పిలిపించి మాట్లాడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారు పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క గారు ఇల్లందు ఎమ్మెల్యే మహబూబాబాద్ డోర్నకల్ వైరా ఎమ్మెల్యేలతో పాటు ఈ కార్యక్రమంలో ఇల్లందు అఖిలపక్ష నాయకులు, దేవరకొండ శంకర్, ఆలేటి కిరణ్, గౌని నాగేశ్వరరావు ముద్రగడ వంశీ, గోపగాని శంకర్రావు, షేక్ యాకుబ్ షావలి బండారుమోహన్ రావు పాల్గొన్నారు

# దక్షిణాది ఆందోళనలూ సనాతన సమర్థకులూ

మార్చి 22న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం దేశవ్యాపితంగా చర్చకు దారితీస్తున్నది. ఏకపక్షంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయడం దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందనే ఆందోళనతో జరుగుతున్న ఈ సమావేశానికి హాజరవుతున్నట్టు కేరళ, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పినరయి విజయన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య ప్రకటించారు. ప్రతిపక్షంలో వున్న వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్‌నూ, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. ఒరిస్సా బిజెపి ముఖ్యమంత్రి చరణ్ మాఝీని, బెంగాల్ తృణమూల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కూడా పిలిచారని చెబుతున్నారు. ఇంకా ఆప్ వంటి పలు రాజకీయ పార్టీల అధినేతలను కూడా ఆహ్వానించారు. 'ఇండియా' వేదిక 2024 ఎన్నికలతో ముగిసిపోయిందని సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్ చెప్పిన నేపథ్యంలో- రాజకీయ చర్చ కాకపోయినా రాజ్యాంగ అంశంపై జరిగే ఒక విస్తృతమైన రాజకీయ సమీకరణ వేదికగా ఈ సమావేశం దృష్టిని ఆకర్షించడంలో ఆశ్చర్యం లేదు. సరిగ్గా ఈ నేపథ్యంలోనే హిందీని బలవంతంగా రుద్దడం కూడా పునర్విభజన చర్చకు తోడై వేడి పెరిగింది.ఎదురు దాడి దేనికి?ఈ సమావేశం ఇంకా జరగక ముందే బిజెపి, దాని భాగస్వాములైన టిడిపి, జనసేన వంటివి ప్రత్యక్షంగా పరోక్షంగా దాడి చేస్తున్నాయి. బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు ఎంపి లక్ష్మణ్ దేశాన్ని విభజించే రాజకీయాల కోసం చెన్నైలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కలసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఈ దేశం ఏమైనా కేక్‌లా కోసుకు తినడానికా అంటూ ఎ.పి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం జయకేతనం సభలో చేసిన వ్యాఖ్య ఇందుకు పరాకాష్ట. ఇదేదో భాషల మధ్య, ఉత్తరాది దక్షిణాది మధ్య, మతాల మధ్య యుద్ధమన్నట్టు పవన్ వ్యాఖ్యలు సాగాయి. తెలుగువారి పట్ల తమిళులు వివక్ష చూపిస్తారని ఆరోపించడమే గాక షరామామూలుగా తన సనాతన మంత్రంతో లౌకికతత్వంపైన విశృంఖల వ్యాఖ్యలకు ఆయన పాల్పడ్డారు. అసలు వివాదానికి కారణమైన కేంద్ర బిజెపిని నెత్తినెత్తుకుని ఉత్తరాది, దక్షిణాది తేడాలేమిటని లౌకిక పార్టీలపై చిందులేశారు. మరోవైపున మంత్రి లోకేశ్ అనేక భాషలు నేర్చుకుంటే తప్పేమిటని హిందీ రుద్దే ప్రయత్నాలకు వంత పాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విషయానికి వస్తే నియోజకవర్గాలు తగ్గుతాయనేది కేవలం ఊహాగానంగా వుందంటూ దాటవేశారు (మళ్లీ ఆయనే 2029 నాటికి మహిళా రిజర్వేషన్ కింద ఎ.పి శాసనసభలో 70 స్థానాలు పెరుగుతాయని సభ సాక్షిగా ఊహించి చెప్పారు. లోక్‌సభలో పెరగకుండా శాసనసభలో మాత్రమే పెరిగే అవకాశముండదని వేరే చెప్పనవసరం లేదు.). దక్షిణాదికి ఒక్క సీటు కూడా తగ్గబోదని హోంమంత్రి అమిత్ షా ఇటీవల చెప్పడాన్ని ఇలాంటి వారు ప్రస్తావిస్తున్నారు. కానీ ఇక్కడ తగ్గకపోయినా అక్కడ పెరిగితే కథ మళ్లీ మొదటికి వస్తుంది కదా అని దక్షిణాది నాయకులు వేసే ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. కనుక పునర్విభజన అయినా, హిందీ భాషను రుద్దడమైనా పూర్తి వివరాలు చెప్పకుండా కేంద్రం ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి ఇది. పవన్ వంటి వారు దక్షిణాది మోడీల్లా మారిపోయి ఎదురు దాడి చేసినంత మాత్రాన, చంద్రబాబు, లోకేశ్ దాటేసినంత మాత్రాన ఒక వాస్తవ సమస్య లేకుండా పోదు. బిజెపితో అనుకూలంగా వుండే జగన్ కూడా తమ ఎంపీల సమావేశంలో ఈ అంశంపై పూర్తి చర్చ తర్వాతే నిర్ణయం తీసుకోవాలని చెప్పారని అంటున్నారు. చెన్నై సమావేశానికి ఆయన కాకపోయినా వైసిపి ఎంపీలు హాజరయ్యే అవకాశముందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి గానీ నిజంగా ఏం జరుగుతుందో చూడాలి. ముందే చెప్పినట్టు ఈ విషయం వరకూ బిఆర్ఎస్ కూడా హాజరవుతానని ప్రకటించింది. కాకపోతే ఆ సమయంలో కూడా రేవంత్ సర్కారుకు సంస్కారం లేదనీ, స్టాలిన్‌కు సంస్కారం వుంది గనక పిలిచారని కెటిఆర్ వ్యాఖ్యానించారు. 2023 శాసనసభ ఎన్నికలకు కాస్త ముందు నుంచి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బిజెపిపై విమర్శలు తగ్గించి కాంగ్రెస్ పైనే కేంద్రీకరించడం తెలిసిన విషయమే. ఏతావాతా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక పరిస్థితి కూడా ఈ దక్షిణాది సమ్మేళనంలో ఎలా వ్యక్తమవుతుందనేది మరో అంశం.పునర్విభజన రహస్యం?ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నట్టు నియోజక వర్గాల తగ్గింపు అనేది ఊహాజనితమైన ప్రశ్న కాదు. పినరయి విజయన్ దీనిపై స్పష్టమైన ప్రకటనే చేశారు. గతంలో చాలా సార్లు చెప్పుకున్నట్టు జాతీయ విధానంలో భాగంగా జనాభా తగ్గింపు కృషిలో జయప్రదమైన దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గించడం కన్నా పొరబాటుండదు. అదే సమయంలో బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు జనాభా విపరీతంగా పెరుగుతున్నా అదుపు చేయనందుకు సత్కరించినట్టు సీట్లు పెంచడమూ తప్పే అవుతుంది. చంద్రబాబు, స్టాలిన్ కూడా ఏ అధ్యయనం లేకుండా చెబుతున్నట్టు జనాభా పెంచేయమని పిలుపివ్వడమూ కాదు. కేంద్ర విధానం రాజ్యాంగబద్ధంగా శాస్త్రీయంగా వుండాలని పినరయి తన ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రతి రాష్ట్రానికీ ఇప్పుడున్న సీట్ల శాతం తగ్గకూడదు. జనాభా తగ్గించినందుకు సీట్ల తగ్గింపు శిక్ష కాకూడదు. 1952, 1963, 1973లో అంటే ప్రతి దశాబ్దికి ఒకసారి జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అయితే 1976లో 42వ రాజ్యాంగ సవరణతో దాన్ని నిలిపేసి 2001 తర్వాత మళ్లీ చేపట్టాలని నిర్ణయించారు. ఈలోగా జనాభా నియంత్రణను ప్రోత్సహించి వివిధ రాష్ట్రాల మధ్య జనాభా అసమానతలు తగ్గించాలనేది ఇక్కడ ఉద్దేశం. 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం దీన్ని 2031 వరకూ నిలిపేశారు. ఇప్పుడు హఠాత్తుగా ఆ చర్చ ముందుకు తెచ్చిన కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు జనాభా నిష్పత్తి ప్రకారమే సీట్లు వుంటాయి గానీ తగ్గబోవని మాట్లాడుతున్నది. అయితే ఇక్కడ సమస్య ఏమిటో పినరయి సూటిగానే లేవనెత్తారు. సీట్ల నిష్పత్తిని కాపాడతారా లేక జనాభా నిష్పత్తిని కాపాడతారా? ఇందులో ఏది పాటించినా సీట్లు తగ్గుతాయని తేల్చిచెప్పారు. గతంలో 1952లో అప్పటి దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటా లోక్‌సభలో 25.35 శాతం వుంటే 1967 నాటికి అది 24.13 శాతానికి తగ్గింది. 1977లో వున్నవాటిని స్తంభింపచేసేనాటికి ఈ వాటా 23.85 శాతానికి దిగజారింది. మామూలుగానే ఇంత తగ్గుదల కనిపిస్తుంటే ఇప్పుడు పెద్ద ఎత్తున జరిగిన జనాభా తగ్గింపు తర్వాత ఇది మరీ కోత పడటం అనివార్యం. కనుకనే పినరయి వంటి వారు ముందు మీ పునర్విభజన ప్రాతిపదిక ఏంటో చెప్పి సీట్ల విషయంలో న్యాయం జరిగేలా హామీ కల్పించి తర్వాతే అడుగు ముందుకేయాలంటున్నారు. ఇదేదో సీట్లు, పార్టీల సమస్యగా చూస్తే పొరబాటు. దేశవ్యాపిత విధానాలు రూపొందించే పార్లమెంటులో రాష్ట్రాలకు అందులోనూ పెద్ద భాగంగా వున్న మొత్తం దక్షిణాదికి తగు ప్రాతినిధ్యం లేకపోతే నష్టం కలుగుతుంది. దేశ సమైక్యతా భావనా దెబ్బ తింటుంది. శుష్క నినాదాలతో అధీకృత దేశభక్తి భంగిమలతో తేలేది కాదు. నిజమైన సమాఖ్య భావనతో రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామిక అవగాహనకు రావాల్సి వుంటుంది. ప్రతి జనాభా లెక్కల తర్వాత పార్లమెంటు నిర్ణయం మేరకు రాష్ట్రపతి ఆదేశాలతో నియోజక వర్గాల పునర్విభజన జరగాలని మాత్రమే రాజ్యాంగం చెబుతున్నది. ఇప్పుడు జనాభా తగ్గించిన రాష్ట్రాలకు నష్టం జరగకూడదంటే ఆ మేరకు నిర్దిష్టమైన కొత్త కొలబద్దలు కావాలి. వాటిపై రాష్ట్రాలతో వివరమైన చర్చ జరగాలి. అవేవీ లేకుండానే అమిత్ షాతో సహా కేంద్ర పెద్దలు ఏకపక్షంగా మాట్లాడటం సందేహాలు పెంచుతున్నది. కేంద్రం ఏకపక్ష నిర్ణయాల నేపథ్యం, దక్షిణాన బిజెపి బలం బాగా తక్కువ కావడం, ఈ సందేహాలను తీవ్రం చేస్తుంది. జనాభా ప్రాతిపదికను ఆధారం చేసుకుని వాదిస్తున్న బిజెపి 2021 నాటికి పూర్తికావలసిన జనభా లెక్కల సేకరణ ప్రక్రియను నిరవధికంగా వాయిదా వేయడం కూడా సందేహాలను పెంచుతోంది.